# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

24.01.2026 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 197 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## సజ్జనార్‌కు ఆ అర్హత లేదు



- ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు.. అది దేశ రక్షణ చర్య
- బీఆర్ఎస్ నేతలను వేధించేందుకే కుట్రలు
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

2

ఫోన్ ట్యాపింగ్ తప్పు కాదని రేవంత్ రెడ్డినే గతంలో చెప్పాడు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దేశ రక్షణ కోసం పోలీసులు చేస్తారు. ఫోన్ ట్యాప్ చేయడం నేరం కాదని.. దేశ రక్షణ కోసం ట్యాపింగ్ చేయవచ్చని నాడు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ చెప్పిన వీడియోని చూపించారు.



2

## మేడారం జాతరకు కేంద్రం సహాయం

**రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు**

ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది.

## టీవీ సీరియల్‌లా సిట్ విచారణ

- ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం
- కేసీఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది
- కేంద్రమంత్రి బండి సంజయ్

3





## సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

2014 నుంచి నేటి వరకు అన్నింటిపైనా విచారణ

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎంపీ చామల లేఖ 3



## లీకులను ఎవరూ నమ్మకండి

02

- సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చా
- లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఫోన్ ట్యాపింగ్‌లో ముగిసిన కెటిఆర్ విచారణ
- దాదాపు 7 గంటలపై పలు రకాలుగా ప్రశ్నలు



## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

- ఆధారాలు, రికార్డుల ఆధారంగా విచారణ
- సిట్ చీఫ్ సజ్జన్నార్ వెల్లడి

2

# వ్యవసాయం ఓ విజ్ఞానం

**జై కిసాన్‌కు తోడు.. జై విజ్ఞాన్.. జై అనుసంధాన్**

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు**

**సూర్యాపేటలో పలు కార్యక్రమాలకు హాజరు**

"వ్యవసాయం ఒక విజ్ఞానమని" ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ , జై అనుసంధాన్ గా మారిందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు.



**సూర్యాపేట, జనవరి 23:** 'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్‌గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు. దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించి

మిగతా 2 లో

## బాసరలో వసంత పంచమి వేడుకలు

- చిన్నారులకు జోరుగా అక్షరాభ్యాసాలు
- పట్టువస్త్రాలు సమర్పించిన శైలజారామయ్యర్

2






## నేతాజీకి ప్రధాని ఘన నివాళి

ధైర్యసాహసాలకు నిదర్శనమని వ్యాఖ్య


.. వివరాలు 4లో




## అమెరికా మరో సంచలన నిర్ణయం

- డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటన

.. వివరాలు 4లో



## మళ్లీ భగ్గుమన్న బంగారం

రూ.1,59,954

.. వివరాలు 4లో



## జనగణనకు రంగం సిద్ధం

**ఏప్రిల్ 1 నుంచి తొలిదశ..**

- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ
- గెజిట్ విడుదల చేసిన సర్కార్

.. వివరాలు 2లో

దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది.ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది.

## గణతంత్ర దినోత్సవ వేళ బాంబు బెదిరింపు

- యూపీ, గుజరాత్‌లో స్కూళ్లకు కాల్స్
- రంగంలోకి దిగిన డాగ్, బాంబ్ స్క్వాడ్

4

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. నోయిడాలోని శివనాడర్ స్కూల్‌తో పాటు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పలుచోట్ల ఉన్న పాఠశాలలకు బెదిరింపు మెయిల్స్ రావడంతో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు అప్రమత్తమై భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు.





# లీకులను నమ్మకండి

- సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చా
- లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఫోన్ ట్యాపింగ్‌లో ముగిసిన కెటిఆర్ విచారణ
- దాదాపు 7 గంటలపై పలు రకాలుగా ప్రశ్నలు

**హైదరాబాద్, జనవరి 23:** లీకులను ఎవరూ నమ్మొద్దు.. ఇది లీకు వీరుల ప్రభుత్వమని కేటీఆర్ ఎద్దేవా చేశారు. లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

**ఆధారాలు, రికార్డుల ఆధారంగా విచారణ : సిట్ చీఫ్ సజ్జన్నార్ వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 23:** మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందనిపేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు..
# అది దేశ రక్షణ చర్య

**బీఆర్ఎస్ నేతలను వేధించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు**

**సిట్ విచారణాధికారిగా సజ్జనార్‌కు నైతిక అర్హత లేదు: ఆర్ఎస్ ప్రవీణ్**

**హైదరాబాద్, జనవరి 23 :** తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ ప్రక్రియపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ఒక నేరం కాదని, దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రభుత్వాలు చేసే ఒక సాధారణ చట్టబద్ధమైన ప్రక్రియ అని ప్రవీణ్ కుమార్ వివరించారు. ఈ ప్రక్రియ స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ఉందని, గతంలో ప్రధాని మన్మోహన్ సింగ్ కూడా దీనిని సమర్థించారని గుర్తు చేశారు. అత్యంత గోప్యంగా ఉండాల్సిన ఈ నిఘా వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం బజారున పడేసిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న సిట్ చీఫ్‌గా సీపీ సజ్జనార్ ఉండటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. గతంలో 'నోటుకు ఓటు' కేసులో ఫోన్ ట్యాపింగ్ చేశారని సజ్జనార్‌పైనే ఆరోపణలు ఉన్నాయని, అలాంటి వ్యక్తికి ఇప్పుడు ఈ కేసును విచారించే నైతిక అర్హత ఎక్కడుందని ప్రశ్నించారు. కేవలం రాజకీయ నాయకులను వేధించడానికే సజ్జనార్ నాయకత్వంలో సిట్ ఏర్పాటు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకు సంబంధం లేని కేసుల్లో వారిని విచారణకు పిలవడం దారుణమన్నారు. రాష్ట్ర సంపదను పక్క రాష్ట్రాలకు దోచుకుపోతున్న కాంగ్రెస్ నేతల అవినీతిని బీఆర్ఎస్ అడ్డుకుంటున్నందునే, తమ నాయకులపై ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ వంటి అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# వ్యవసాయం ఓ విజ్ఞానం

మొదటి పేజీ తరువాయి



లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉ ఒడేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజుర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజుర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉ మ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాసరలో వసంతపంచమి వేడుకలు

**చిన్నారులకు జోరుగా అక్షరాభ్యాసాలు**



**నిర్మల్, జనవరి 23:** బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండోమెంట్ ప్రత్యేక కమిషనర్ శైలజారామయ్యార్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ తదితరులు ఆలయానికి చేరకుని వసంతపంచమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. బిజెపి పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు. ఉదయం ఆలయం చేరుకున్న శైజలారామయ్యర్‌కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. శ్రీ జ్ఞాన సరస్వతీదేవిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయంలో రద్దీ నెలకొంది. క్యూలైన్లలో బారులు తీరారు. చిన్నారులకు అక్షరాభ్యాసం కోసం పెద్ద ఎత్తున తల్లిదండ్రులు కూడా తరలివచ్చారు. అమ్మవారి సన్నిధిలో చిన్నారులతో అర్చకులు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. తెల్లవారుజామున 1.30 గంటలకు శ్రీ జ్ఞాన సరస్వతీదేవి, మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్లకు అభిషేకంతో పాటు మంగళవాయిద్య సేవ, సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు. వేకువజామున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో అంజనాదేవి, సీఐ కిరణ్, ఎస్సై నవనీత్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు దేవస్థానం తరపున పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు మొదలయ్యాయి. వేకువ జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు.

# జనగణనకు రంగం సిద్ధం

- ఏప్రిల్ 1 నుంచి తొలిదశ..
- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ
- గెజిట్ విడుదల చేసిన సర్కార్



**న్యూఢిల్లీ, జనవరి 23:** దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.

# మేడారం జాతరకు కేంద్రం సహాయం

**రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు**



**న్యూఢిల్లీ, జనవరి 23:** ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క - సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

- సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు
- రెండేళ్లయినా లీకుల వ్యవహారమేనా
- కోల్ స్కామ్‌తో పతనం ఖాయం
- హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, జనవరి 23:** సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్థి బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్.. పొట్టు.. లట్టుకి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు.



సింగరేణిలో సోలార్ పవర్ స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి సృజన్ గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఉరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్ వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కట్టుకథలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా ఒక మెగావాట్ సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.3కోట్లు అవుతుంది. రాష్ట్రంలో మాత్రం ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తికి రూ.5.04 కోట్లు ఇచ్చారు. అదనంగా సింగరేణి భూములు కూడా ఇచ్చారు. సింగరేణిలో సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.214 కోట్లు అదనంగా చెల్లించారు. సింగరేణిలో మరో సోలార్ పవర్‌ప్లాంట్‌లోనూ స్కామ్ చేశారు. బొగ్గు కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిన తర్వాతే కిషన్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారన్నారు.

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

- ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం
- కేసీఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది
- కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్, జనవరి 23:** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారు. ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు



చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారిశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్. తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన సిట్‌లో ఆఫీసర్లు నిజాయితీ పరులని.. వారికి స్వేచ్ఛనివ్వాలన్నారు బండి సంజయ్. అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేయడానికి హడావిడి చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ సర్కార్ కు లేదన్నారు బండి సంజయ్. ఏఐసీసీ ఆఫీస్ కు ..ఫాంహౌస్ కు డీల్ కుదరడం లేదని అందుకే కేసును సాగదీస్తున్నారని చెప్పారు. అన్ని ఆధారాలుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకుంటేనే ప్రజలకు నమ్మకం కల్గుతుందన్నారు బండి సంజయ్.

# బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్, హరీష్‌రావు భేటీ

**హైదరాబాద్, జనవరి 23:** సిట్ కార్యాలయానికి వెళ్ళేముందు తెలంగాణ భవన్ లోపల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయిన కేటీఆర్, హరీష్‌రావు భేటీ అయ్యారు. ఆతర్వాత కేటీఆర్ మీడియా తో మాట్లాడారు. ఈ కేసులో ఏమీ లేదు. మాకు ఏం సంబంధం లేదని కేటీఆర్ తెలిపారు. పదిసార్లు పిలిచినా హాజరవుతా.. అటెన్షన్ డైవర్షన్ కోసమే ఈ కుట్రలు అని మండిపడ్డారు. రేవంత్.. తన మంత్రులతో సహా మా అందరి ఫోన్లు ట్యాప్ చేస్తున్నాడు అని కేటీఆర్ ఆరోపించారు. రూ.50 లక్షలతో నోటుకు ఓటులో దొరికిన ఒక దొంగ ఇవాళ ముఖ్యమంత్రిగా ఉండటం వల్లే.. ఈ రాజకీయ కక్ష సాధింపులు అని అన్నారు. 6 గ్యారెంటీల మోసం, 420 హామీల దగా, సింగరేణి బొగ్గు కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ కుతంత్రాలు అన్న ÷ర్ అయ్యారు. నాలుగు కోట్ల ప్రజలను నయవంచన చేసిన ముఖ్యమంత్రిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ ను బొంద పెట్టేదాకా నిద్రపోం అని కేటీఆర్ తెలిపారు. విచారణలో ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతామని వెల్లడించారు. ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోంది.. కెసిఆర్ సైనికులు గా ఉద్యమం నుంచి ఉద్భవించిన నాయకత్వం బీఆర్ఎస్ ది



అని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో పదేళ్లు అధికారంలో ఉన్నాము. మేము ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు.. మేము టైం పాస్ రాజకీయాలు చేయలేదు.. ప్రతిపక్షాలను వేధించ లేదన్నారు. విచారణ లకు భయపడే వారు ఎవరూ లేరని తెలిపారు. రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయి లాగా మారిందని ఎద్దేవ చేశారు. రోజుకో అంశం తో డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. పుట్టిన భూమి సాక్షిగా అక్రమ, అనైతిక పనులు నేను చేయలేదు. నేను డ్రగ్స్ తీసుకుంటానని.. నాకు హీరోయిన్ లతో సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేశారన్నారు. మా కుటుంబాలను ఇబ్బంది పెట్టారు.. అయినా నేను ఎప్పుడూ భయపడలేదు.. హీరోయిన్‌ల ఫోన్‌లు ట్యాప్ అయ్యాయని మీరే లీకులు ఇచ్చారు.. మళ్ళీ ఏమి లేదని మీరే అన్నారు. ఈ రాష్ట్రంలో ఇప్పుడు ఫోన్ లు ట్యాప్ అవ్వడం లేదని పోలీసులు చెబుతారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ విషయంపై డీజీపీ శివదర్ రెడ్డి మీడియా ముందు చెబుతారా అని ప్రశ్నించారు. బొగ్గు స్కాం ను హరీష్ రావు బయట పెట్టారు.. మంత్రులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించలేదు.. హరీష్ రావు కు నోటీసులు ఇచ్చి పిలిస్తే.. వాళ్లకు ఎలా సమాధానం చెప్పాలో అలా చెప్పాడని తెలిపారు. రాష్ట్రంలో దోపిడి దొంగల ముఠా ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో కొందరు పోలీసులు ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

# సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

**2014 నుంచి అన్నింటిపైనా విచారణ**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎంపి చామల లేఖ**

**న్యూఢిల్లీ,జనవరి 23:** సింగరేణిలో 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని టెండర్లపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో తలెత్తిన వివాదంపై తక్షణమే స్పందించి ఇద్దరు సభ్యులతో కూడిన బృందాన్ని విచారణకు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేవలం నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దు అంశానికే ఈ



విచారణను పరిమితం చేయొద్దని కోరారు. సింగరేణిలో గడిచిన పదేళ్లలో జరిగిన అన్ని టెండర్లు, అధికారిక ప్రక్రియలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను బలంగా నమ్ముతున్నానని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్నిటెండర్లు, కాంట్రాక్టులు, అధికారిక నిర్ణయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోపాటు, ప్రస్తుతం కొనసాగుతున్న టెండర్ ప్రక్రియలను కూడా ఈ విచారణ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. సింగరేణి సంస్థ ప్రయోజనాలను కాపాడే దిశగా, గత పదేళ్లుగా టెండర్ల కేటాయింపుల్లో ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే, వాటిని తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. సింగరేణి లాంటి ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రంగ సంస్థలో పారదర్శకత, ప్రజాహితాన్ని కాపాడటం అత్యంత అవసరమని చెప్పుకొచ్చారు. కిషన్‌రెడ్డి వెంటనే స్పందించి 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్ల ప్రక్రియలను ఈ ఉన్నత స్థాయి విచారణ బృందం పరిధిలోకి తీసుకురావాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.



# జంపన్న వాగులో ముగ్గురి మునక

**కాపాడిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది**

**సకాలంలో స్పందించి 5వ బెటాలియన్ పోలీసులు**

**సిబ్బంది ధైర్యసాహసాలను అభినందించిన కమాండెంట్**

**తాడ్వాయి, జనవరి 23:** మేడారం మహా జాతరలో జంపన్న వాగు వద్ద శుక్రవారం పుణ్యస్నానాలు చేస్తూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతున్న ముగ్గురు భక్తులను ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రాణాలకు తెగించి కాపాడారు. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన మేకల జంపయ్య (36), మేకల సరిత (14), మేకల శిరీష (13) జంపన్న వాగులో స్నానం చేస్తుండగా అకస్మాత్తుగా లోతైన ప్రాంతంలోకి వెళ్లి నీటిలో మునిగిపోసాగారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆందోళన చెందగా, అక్కడ విధుల్లో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ 5వ బెటాలియన్ కానిస్టేబుళ్లు రాందాస్, ప్రవీణ్, రాజశేఖర్, రవి, రాజు, హరీష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా నీటిలోకి దూకారు. మునిగిపోతున్న ముగ్గురిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. తమ వారి ప్రాణాలు కాపాడిన పోలీసులకు బాధితుల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ ధన్యవాదాలు తెలిపారు. సిబ్బంది సమయస్ఫూర్తిని, సాహసాన్ని 5వ బెటాలియన్ కమాండెంట్ కె.సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా అభినందించారు. మేడారం వంటి భారీ జాతరలో భక్తుల ప్రాణ భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యతని కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కోవడానికి ఎస్డీఆర్ఎఫ్ బృందాలు వాగు వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటాయని భక్తులకు భరోసా ఇచ్చారు.

# మేడారం జాతరలో ప్రమాదం

**ఎల్ఈడీ బోర్డు పడి భక్తునికి గాయాలు**




**తాడ్వాయి, జనవరి 23:** మేడారం మహా జాతరలో శుక్రవారం ఒక స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. హరిత హోటల్ వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లైటింగ్ నేమ్ బోర్డు అకస్మాత్తుగా కూలిపోవడంతో ఓ భక్తుడు గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల నరసయ్య అనే భక్తుడు జాతరకు వచ్చి, హరిత హోటల్ వై జంక్షన్ సమీపంలోని ఎల్ఈడీ నేమ్ బోర్డు స్టాండ్ పక్కన నిలబడి ఉన్నాడు. అయితే, ఆ స్టాండ్ అకస్మాత్తుగా పక్కకు ఒరిగి నరసయ్యపై పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమ నించిన తోటి భక్తులు తక్షణమే స్పందించి, బాధితుడిని సమీపం లోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు ప్రథమ చికిత్స అందించి, అవసరమైన వైద్య సేవలు అందజేశారు. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. భారీగా భక్తులు తరలివస్తున్న తరుణంలో ఇలాంటి బోర్డులు, స్టాండ్లు పటిష్టంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# మెతకు ఆనంద్‌కు స్పీకర్ నోటీసులు



**వికారాబాద్, జనవరి 23:** వికారాబాద్ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్‌కు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లీగల్ నోటీసులు పంపారు. తన న్యాయవాది ద్వారా ఈ నోటీసులు పంపిన స్పీకర్.. పలు అంశాలను అందులో ప్రస్తావించారు. ఆనంద్ తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మానసికంగా క్షోభ పెట్టినందుకు మాజీ ఎమ్మెల్యే రూ.10కోట్ల నష్ట పరిహారం చెల్లించాలని స్పీకర్ నోటీసుల్లో పేర్కొన్నారు. అలాగే వారం రోజుల్లో బహిరంగంగా తనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టం ప్రకారం.. న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. మెతుకు ఆనంద్ ఈ ఏడాది జనవరి 14, 19 తేదీల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. తనపై నిరాధార, తప్పుడు, అసత్య, అభూత కల్పనలు, కట్టు కథలతో కూడిన అవినీతి ఆరోపణలతో పాటు చేశారని ధ్వజమెత్తారు. తన వ్యక్తిగత జీవితానికి, గౌరవానికి భంగం కలిగించే విధంగా ఆ వ్యాఖ్యలున్నాయని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసుల్లో వివరించారు.




సంపాదకీయం

# మహిళా శక్తికి ఐద్వా చిరునామా కావాలి!

మహిళలు అన్ని రంగాల్లో విప్లవం, విజయాలు సాధిస్తున్నా ఇంకా ఎక్కడో లోటు కనిపిస్తూనే ఉంది. నేటికీ మహిళలు భారతదేశంలో స్వేచ్ఛగా తిరగలేని దుస్థితిలోనే ఉన్నారు. ధైర్యంగా ఒంటరిగా వెళ్లలేని పరిస్థితులు నేటికీ ఉన్నాయి. బట్టల విషయంలో ఇటీవల నటుడు శివాజీ చేసిన ఓ వ్యాఖ్యపై రచ్చ చేశారే తప్ప..అందులో నిజమెంత అన్నది మహిళలే ఆలోచించలేకపోయారు. అంగాంగ ప్రదర్శన, కురచ బట్టలు, అర్ధనగ్న ప్రదర్శన వంటివన్నీ ఏ స్వేచ్ఛ కిందకు వస్తాయో చెప్పాలి. యత్ర నార్యంతు పూజ్యతే.. అన్న నానుడిని తుంగలో తొక్కాం. ప్రధానంగా మృగసామ్రాజ్యం ఇంకా నడుస్తోంది. ఈ సమాజం మారాలంటే ఇంకొంత కాలం పడుతుంది. అందుకు మనమంతా పోరాడాలి. మహిళలను, చిన్నపిల్లలను గౌరవించే దాకా పోరాడాలి. వారికి రక్షణ కల్పించే వరకు పోరాడాలి. వారు స్వేచ్ఛగా తిరగగలిగే పరిస్థితులు వచ్చే వరకు పోరాడాలి. ఇవన్నీ కూడా సమిష్టి పోరాటాలతోనే సాధ్యం అవుతాయి. పనిప్రదేశాలు, ఉద్యోగాలు, బస్సులు, రైళ్లు, రాజకీయ పార్టీలు, సినిమాలు.. విద్యారంగం..ఇలా ఒక్కటేమిటి అన్ని చోట్లా మృగాళ్ల పెత్తనమే తప్ప ఆడ పెత్తనం కానరావడం లేదు. నేటి పాలనలో మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కాలరాయబడుతున్నాయి. పాలనారంగంలో మహిళలు అక్కడక్కడా ఉంటున్నా న్యాయం దక్కడం లేదు. మమతా బెనర్జీ లాంటి మహిళ పాలనలో ఉన్న బెంగాల్లో కూడా నిత్యం అత్యాచారాలు సాగుతున్నాయి. ఇలాంటి వాటిపై మమతా బెనర్జీ పోరాడడం లేదు. తన పాలనలో మహిళలను సురక్షితంగా ఉన్నారని ధైర్యంగా చెప్పలేక పోతున్నారు. అంటే మహిళలకు అధికారం అప్పగించినా దానిని సరిగా వినియోగించడం లేదని సగటు మహిళ అర్థం చేసుకోవాలి. ఎంత ఎదిగినా పురుషాధిక్యం పోవడం లేదు. ఎందుకనే కారణాలను వెతకాలి. వాటిపై పోరాడాలి. స్త్రీలను మళ్లీ ఇంటికే, వంటింటికే పరిమితం చేసే ఆలోచన నుంచి బయట పటడం లేదు. లైంగిక దాడులకు గురిచేస్తున్నారు. రక్షణ కరువైన సమాజంలో బతుకుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అఖిల భారత మహాసభలు ఈ నెల 25 నుండి పోరాటాల గడ్డ తెలంగాణలో జరగబోతున్నాయి. తన భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోబోతున్న ఈ సభల సందర్భంగా ఐద్వా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎంతసేపు మనువాదం అంటూ తిట్టి పోసుకోవడం మానాలి. అసలు మనువాదం అంటే ఈ సమాజానికి తెలియదు. తెలిసిందల్లా ఆడవాళ్లను అణచివేయడం. దీనిపై ఐద్వా చర్చించాలి. అన్నింటికన్నా ముందు.. మహిళలను ఐద్వా గొడుగు కిందకు తీసుకుని వచ్చి ఉద్యమించాలి. ఇదేదో లెఫ్ట్ పార్టీల మహిళా సంఘం అన్న భావన నుంచి బయటపడేయాలి. హైదరాబాద్ నగరంలో ఐద్వా ఆలిండియా మహాసభలు జరగబోతున్న వేళ...ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించాలి. అంటే మహిళా సమాజం ఎదుర్కొంటున్న సమయలను చర్చించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యం వుంది. ఇప్పుడు మహిళా లోకానికి చాలా అవసరమైన సూచనలు, సలహాలు చేయాల్సిన అవసరం ఐద్వాపై ఎక్కువగా ఉంది. మహిళల్లోనూ కలువివక్ష ఉంది. వర్ణ వివక్ష ఉంది. మహిళలంతా ఒక్కటే అన్న భావన నేటికీ రాలేదు. అందుకే మహిళల గొంతు ఇంకా బలంగా వినిపించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇంట్లోనే కాదు సమాజంలో కూడా కలసికట్టుగా నినదించే స్థాయికి రావాలి. అంతా కలిసి ఐక్యంగా ఉండేందుకు అవగాహన పెంచుకోవడమే కాకుండా, సమస్యలపై పోరాడే శక్తి ఉందని నిరూపించాలి. ఈ మహాసభలు అలాంటి ఉత్సాహాన్ని ఇస్తాయని సగటు మహిళకు ధైర్యం ఇచ్చేలా చేయాలి. ఎందుకంటే దేశ వ్యాప్తంగా అనేక అంశాలపై ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఐద్వాకు ఉంది. అసంఘటిత రంగంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. అవన్నీ ప్రేరణగా ముందుకు సాగాల్సిన గురుతర బాధ్యత ఐద్వా మీద ఉంది. ఎందుకంటే సోషల్ మీడియా పెరిగిన తర్వాత మహిళల హక్కులు దుర్వినియోగం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఐద్వా బాధ్యత తీసుకోవాలి. మహిళలను అశ్లీలంగా చూపే సినిమా సన్నివేశాలపై పోరాడాలి. సోషల్ మీడియాలో స్త్రీ వ్యక్తిత్వ హననం జరగకుండా నిలబడాలి. సమస్య ఏదైనా ఐద్వా పోరాడుతుందన్న సందేశం రావాలి. ఎందుకంటే వివిధ రంగాల్లో ఉన్న మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తమ తరపున మాట్లాడే వాళ్లు లేక చాలా మంది మహిళలు ఒంటరిగా బాధపడుతున్నారు. అలాంటి వారికి ఐద్వా గొంతుక కావాలి. ఎంత పురోగతి సాధించినా మహిళలంటే సమాజంలో చిన్నచూపు ఉంది. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాల్సిన అవరసం ఉంది. అలాగే నేడు కులాలు, మతాల పేర మనుషులను చీల్చుతున్నారు. అందులో మహిళలు ఎక్కువగా బలైపోతున్నారు. కనుక ప్రస్తుత పరిస్థితుల్లో ఐద్వా కృషి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది రైతు మహిళలు తుపాకీ చేతబట్టి పోరాడటమే గాకుండా, అలనాటి వర్గ పోరాటాల్లో ముందు నిలిచిన వీరనారి ఐలమ్మలను కన్న నేల ఇది. సమాజం విముక్తితోనే స్త్రీ విముక్తి ముడిబడి ఉందన్న లక్ష్యం రావాలి. మహిళను ఇంకా వంటిమనిషిగా, విలాసవస్తువుగా చూసే దౌర్భాగ్యం పోవాలంటే ఐద్వా పోరాటాలు మరింత పదునుదేలాలి. 33 శాతం మహిళ రాజకీయ రిజర్వేషన్లు హక్కుగా తక్షణం అమల్లోకి వచ్చేలా పోరాడాలి. పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం, ప్రాధాన్యం పెరగాలి. అందుకోసం పోరాటం చేయాలి. కేవలం చదువుకున్న కార్పోరేట్ మహిళలకు అధికారం వస్తే సరికాదు...నిమ్న, బడుగు బలహీన వర్గాల మహిళల చేతికి అధికారం దక్కాలి. సామాజిక న్యాయ పోరాటంలోనూ మహిళల ఐక్యతను బలంగా చాటాలి. స్త్రీని వంటగదికి, సంతాన ఉత్పత్తికి, పురుషునికి సేవ చేసే సేవకురాలిగా పరిమితం చేయాలని చూస్తున్న ఈ సమాజంపై తిరుగుబాటు రావాలి. అభ్యుదయ ఆలోచనలతో ప్రజా ఉద్యమాలు నిర్మించవలసిన అవసరం ఉన్నదని గుర్తించి ఐద్వా విస్తృతంగా తన పరిధిని పెంచుకుని ప్రతి మహిళకు గొడుగు కావాలని ఆశిద్దాం.

# నేతాజీకి ప్రధాని ఘన నివాళి



**ధైర్యసాహసాలకు నేతాజీ నిదర్శనమని వ్యాఖ్య**

న్యూఢిల్లీ, జనవరి 23: స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని నాయకత్వానికి, అచంచల దేశభక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ధైర్యసాహసాలు, పట్టుదలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రతీక అని, దేశానికి ఆయన సేవలు అనితరసాధ్యమని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆయన జయంతిని యావత్ దేశం పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటోందని అన్నారు. అచంచల దేశభక్తికి, భయ-ంమే తెలియని నాయకత్వ పటిమకు అసలైన ప్రతీకగా నిలిచే నేతాజీ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి ఏడాది కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించింది. ఇక 2023లో అండమాన్, నికోబార్ దీవ సముదాయంలోని 21 ద్వీపాలకు పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీతల పేర్లను ఖరారు చేసింది. ఇదిలావుంటే దశవ్యాప్తంగా నేతాజీకి ప్రజలు నివాళి అర్పించారు. ఆ మహానుభావుడి ధైర్యసాహసాలను గుర్తు చేసుకున్నారు. ఇకపోతే బ్రెజిల్ అధ్యక్షుడు లుల డ సిల్వాకు స్వాగతం పలకడానికి ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వచ్చే నెలలో లుల భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో మోదీ ఆయనతో మాట్లాడారు. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలపై ముచ్చటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం సుదృఢంగా సాగుతోందని, వచ్చే ఏడాది నూతన శిఖరాలను అధిరోహిస్తుందంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెండు దేశాలూ ట్రంప్ టారిఫ్‌ల బారిన పడడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.




# అమెరికా మరో సంచలన నిర్ణయం

**డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటన**

**వాషింగ్టన్, జనవరి 23:** అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వోనుంచి అధికారికంగా వైదొలిగింది.రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు తెలిపింది. అయితే ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు వెల్లడించాయి. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ పూర్తి కాదన్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదన్నారు. దీంతో ఇక్కడ ఘర్షణ తప్పేట్లు లేదు.

# మళ్లీ భగ్గుమన్న బంగారం

**ఒక్కరోజులోనే ఐదు వేలు పెరిగిన రేటు**



**న్యూఢిల్లీ, జనవరి 23:** తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పెరిగింది. రోజురోజుకూ కొత్త గరిష్టాలకు ధరలు ఎగబాకుతున్నాయి. గ్రీన్‌లాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారిన వేళ తగ్గుముఖం పట్టిన పసిడి ధర మళ్లీ పైకెగిసింది. డెన్మార్క్ అధీనంలోని ద్వీపాన్ని బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకోబోమని ట్రంప్ ప్రకటించడంతో.. గురువారం బంగారంలో లాభాల స్వీకరణ కనిపించింది. అయితే, అది ఒక్క రోజుకే పరిమితమైంది. ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలు మోహరించడంతో మరోసారి అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపర్లు బంగారం వైపు పెట్టుబడులను మళ్లిస్తున్నారు. బంగారానికి పెరిగిన డిమాండ్ కారణంగా మళ్లీ దీని ధర పెరిగింది. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 5 వేల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం 4,945 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1,59,954 పలుకుతోంది. గురువారంతో పోలిస్తే ఒక్క రోజులోనే పసిడి రూ.5వేలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.41 లక్షలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు 98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.25 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.




# గణతంత్ర దినోత్సవ వేళ బాంబు బెదిరింపు

- రిపబ్లిక్ డే రోజున భారత్‌లో దాడులకు స్కెచ్
- పంజాబ్ గ్యాంగ్‌స్టర్లు, పాక్ ఉగ్రసంస్థల కుట్ర..
- నిఘా వర్గాల హెచ్చరికలు

**న్యూఢిల్లీ, జనవరి 23:** గణతంత్ర దినోత్సవానికి ముందు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర్‌ప్రదేశ్ నొయిడాలోని శివనాడార్ పాఠశాల సహా గుజరాత్ అహ్మదాబాద్‌లోని సెయింట్ కబీర్, సెయింట్ జేవియార్ పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. ఈ విషయమై వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ముమ్మర తనిఖీలు చేపట్టారు. పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో పాటు సెలవు ప్రకటించి విద్యార్థులను ఇంటికి పంపించారు. పాఠశాలల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లు క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే ప్రాథమిక తనిఖీల అనంతరం ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. ఇటీవల ఇలాంటి బెదిరింపు కాల్స్ ఎక్కువ అవుతున్నాయని, సంఘ విద్రోహులు సహా కొంతమంది ఆకతాయిలే ఇలాంటి కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సదరు బెదిరింపు కాల్, ఇ-మెయిల్ ఎక్కడ నుంచి వచ్చాయన్న విషయాన్ని తెలుసుకునే దిశగా ఐటీ అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.

# భారత్‌కు మరో పారిశ్రామిక రివల్యూషన్ సెంటర్




**ఢిల్లీ, జనవరి 23:** కొత్తగా మరో ఐదు నాలుగో పారిశ్రామిక విప్లవ సెంటర్లను ఏర్పాటు చేయాలని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూ ఈఎఫ్) నిర్ణయించింది. వీటిలో ఒకదాన్ని భారత్‌లో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ముంబై, తెలంగాణల్లో రెండు సెంటర్లు ఉండగా.. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో మరో సెంటర్ ఏర్పాటు చేయాలని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. భారత్‌తోపాటు ఫ్రాన్స్, యూకే, యూఏఈలో ఈ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. 2017లో నాలుగో పారిశ్రామిక విప్లవం నెట్‌వర్క్‌ను డబ్ల్యూఈఎఫ్ లాంచ్ చేసింది. ప్రభుత్వాలు, ప్రైవేటు రంగం, నిపుణులు అందరూ కలిసి వేగంగా ఎదుగుతున్న టెక్నాలజీలు సామాజిక మేలు కోసం ఉపయోగపడేలా చేయడమే వీటి ప్రధానోద్దేశ్యం. స్థానిక ప్రభుత్వాలు, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేస్తూ అందరికీ ఉపయోగపడే పాలసీ ఫ్రేమ్‌వర్క్‌లను తయారు చేయడంలో ఈ సెంటర్లు కీలకపాత్ర పోషిస్తాయి.

# అమెరికాలో 5 ఏళ్ల బాలుడి అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 23:** అమెరికాలో ఐదేళ్ల బాలుడిని ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకోవడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. మిన్నసోటా రాష్ట్రంలో ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) ఏజెంట్లు ఈ చర్యకు పాల్పడగా, ఈ ఘటనపై రాజకీయంగా పెద్ద దుమారం రేగింది. బాలుడిని 'ఎర'గా వాడుకున్నారని పాఠశాల అధికారులు ఆరోపిస్తుండగా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) ఈ ఆరోపణలను ఖండించింది. ఈ ఘటనపై అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇండియా టుడే' కథనం ప్రకారం "లియామ్ రామోస్ ఇంకా పసివాడు. అతడిని ఐస్ ఏజెంట్లు ఎరగా వాడటం దారుణం. ఇది నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది" అని ఆమె అన్నారు. అయితే, ఈ ఆపరేషన్‌ను ప్రస్తుత ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. చట్టాన్ని అమలు చేస్తున్న అధికారులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. మంగళవారం కొలంబియా హైట్స్‌లో 5 ఏళ్ల లియామ్ రామోస్, అతడి తండ్రి ఏడ్రియన్ ఏరియాస్‌ను వారి ఇంటి వద్ద ఐస్ ఏజెంట్లు అదుపులోకి తీసుకున్నారు. ఏజెంట్లు బాలుడి చేత ఇంటి తలుపు తట్టించి, లోపల ఎవరైనా ఉన్నారేమోనని చూశారని, ఇది బాలుడిని ఎరగా వాడటమేనని స్కూల్ సూపరింటెండెంట్ జెనా స్టెన్‌విక్ ఆరోపించారు. కానీ, బాలుడి తండ్రి పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ సమయంలో బాలుడి భద్రత కోసమే తమ అధికారులు అతడితో ఉన్నారని డీహెచ్‌ఎస్ వాదిస్తోంది. ప్రస్తుతం తండ్రీకొడుకులిద్దరినీ టెక్సాస్‌లోని డిటెన్షన్ సెంటర్‌కు తరలించారు. ఆశ్రయం కోసం చేసుకున్న దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నప్పటికీ వారిని అదుపులోకి తీసుకున్నారని కుటుంబ న్యాయవాది తెలిపారు. గత రెండు వారాల్లో ఈ స్కూల్ డిస్ట్రిక్ట్ నుంచి ఐస్ ఏజెంట్ల చేతికి చిక్కిన నాలుగో విద్యార్థి లియామ్ కావడం గమనార్హం.





# సూర్య, ఇషాన్ విధ్వంసం

రాయ్‌పూర్ లో పరుగుల వరద.. భారత్ రికార్డు విజయం

సిరీస్ లో 2-0 ఆధిక్యం

కివీస్ విలవిల

209 పరుగుల లక్ష్యం 15.2 ఓవర్లలోనే పూర్తి

కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన సూర్య కుమార్ (37 బంతుల్లో 82 నాటౌట్)





**రాయ్‌పూర్, జనవరి 24:**

రాయ్‌పూర్ వేదికగా శుక్రవారం రాత్రి జరిగిన రెండో టీ-20 సమరంలో భారత బ్యాటర్లు విశ్వరూపం ప్రదర్శించారు. న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని మంచినీళ్ల ప్రాయంలా ఛేదించారు. బౌలర్ల వైఫల్యంతో భారీ స్కోరు సమర్పించుకున్నప్పటికీ, బ్యాటింగ్ లో ఆకాశమే హద్దుగా చెలరేగి కివీస్ కు చుక్కలు చూపించారు. కేవలం 15.2 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకోవడమే కాకుండా, ఐదు మ్యాచ్ ల సిరీస్ లో 2-0 ఆధిక్యాన్ని సాధించారు.

## సూర్య.. ఇషాన్.. సునామీ

లక్ష్య ఛేదనలో భారత ఓపెనర్ ఇషాన్ కిషన్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. కేవలం 32 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్లతో 76 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు గట్టి పునాది వేశారు. ఆయన స్ట్రైక్ రేట్ కివీస్ బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. ఇషాన్ అవుటైన తర్వాత క్రీజులో పాతుకుపోయిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన మార్కు షాట్లతో మైదానం నలువైపులా పరుగుల వరద పారించారు. 37 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 82 పరుగులు చేసి అజేయంగా నిలిచారు.

## రికార్డు స్థాయి ఛేదన

సాధారణంగా 200 పరుగుల లక్ష్యం అంటే చివరి ఓవర్ వరకు ఉత్కంఠ ఉంటుంది. కానీ భారత బ్యాటర్ల ధాటికి ఈ మ్యాచ్ ఏకపక్షంగా మారింది. ఇషాన్, సూర్యకు తోడుగా చివర్లో శివమ్ దూబే (18 బంతుల్లో 36 నాటౌట్) కూడా మెరుపులు మెరిపించారు. ఫలితంగా ఇంకా 28 బంతులు మిగిలి ఉండగానే భారత్ రికార్డు విజయాన్ని నమోదు చేసింది. టీ-20 చరిత్రలో 200 పైచిలుకు లక్ష్యాన్ని ఇంత వేగంగా ఛేదించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## కివీస్ పోరాటం వృథా

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (44), కెప్టెన్ శాంట్నర్ (47 నాటౌట్), డెవాన్ కాన్వే (19) రాణించడంతో కివీస్ గౌరవప్రదమైన స్కోరు సాధించింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా తలా రెండు వికెట్లు పడగొట్టారు. బ్యాటింగ్ కు అనుకూలించే పిచ్ కావడంతో బౌలర్లు ప్రభావం చూపలేకపోయారు. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కిషన్ కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

# భారత్‌కు రాకుంటే భారీ మూల్యం

బంగ్లాదేశ్ నిర్ణయంతో రూ. 240 కోట్ల నష్టం

టీ-20 ప్రపంచకప్ నుంచి తప్పుకుంటే నిధులు కట్

- ద్వైపాక్షిక సిరీస్ లపైనా ప్రభావం

**ఢిల్లీ/ధాకా, జనవరి 24:**

భారత్ వేదికగా 2026లో జరిగే ఐసీసీ టీ-20 ప్రపంచకప్ లో పాల్గొనబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) చేసిన ప్రకటన ఆ దేశ క్రికెట్ కు శాపంగా మారనుంది. భద్రతా కారణాల సాకుతో తమ మ్యాచ్ లను శ్రీలంకకు మార్చాలని, లేదంటే టోర్నీని బహిష్కరిస్తామని బీసీబీ హెచ్చరించింది. అయితే ఈ అనాలోచిత నిర్ణయం వల్ల బంగ్లాదేశ్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పని పరిస్థితి నెలకొంది. ప్రపంచకప్ నుంచి తప్పుకుంటే బీసీబీ దాదాపు రూ. 240 కోట్లు (బంగ్లా కరెన్సీలో రూ. 325 కోట్లు) నష్టపోయే ప్రమాదం ఉంది. ఐసీసీ నుంచి రావాల్సిన ఆదాయ వాటాతో పాటు బ్రాడ్ కాస్టింగ్ హక్కుల ద్వారా వచ్చే నిధులను కోల్పోవాల్సి వస్తుంది. బోర్డు మొత్తం ఆదాయంలో ఇది 60 శాతానికి సమానం. దీనికి తోడు స్పాన్సర్లు కూడా వెనక్కి తగ్గితే బోర్డు ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారవుతుంది. ఈ నిర్ణయం ఆగస్టులో భారత్ తో జరగాల్సిన ద్వైపాక్షిక సిరీస్ పైనా ప్రభావం చూపనుంది. భారత్ తో సిరీస్ ద్వారా వచ్చే ఆదాయం ఇతర దేశాలతో ఆడే 10 మ్యాచ్ లతో సమానం. ఇప్పుడు ఆ ఆదాయానికి కూడా గండి పడనుంది. రాజకీయ కారణాలతో ప్రభుత్వ క్రీడా సలహాదారు ఆసిఫ్ నస్రుల్ తీసుకున్న ఈ నిర్ణయంపై సీనియర్ ఆటగాళ్లు అసంతృప్తిగా ఉన్నా బయటకు చెప్పలేకపోతున్నారు. బంగ్లా స్థానంలో స్కాట్లాండ్ కు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి.



# బంగ్లాపై చర్యలకు రంగం సిద్ధం?

జై షా సీరియస్..

దుబాయ్ లో మంతనాలు

**దుబాయ్, జనవరి 24:**

2026 టీ-20 ప్రపంచకప్ కోసం భారత్ కు వచ్చేందుకు బంగ్లాదేశ్ నిరాకరిస్తుండటంతో ఐసీసీ చైర్మన్ జై షా కఠిన చర్యలకు ఉపక్రమించారు. దుబాయ్ వేదికగా దీనిపై ముమ్మర సంప్రదింపులు జరుపుతున్నారు. భద్రతా కారణాలతో తమ మ్యాచ్ లను శ్రీలంకకు మార్చాలని బంగ్లా కోరగా, ఐసీసీ ఆ విజ్ఞప్తిని ఇప్పటికే తిరస్కరించింది. భారత్ లో ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేసింది. అయినా బీసీబీ వెనక్కి తగ్గకపోవడంతో జై షా తీసుకోబోయే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

# రంజీలో సర్ఫరాజ్ 'డబుల్' మోత



- హైదరాబాద్ పై 227 పరుగులతో విధ్వంసం
- ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో 5వ ద్విశతకం
- 5 వేల పరుగుల మైలురాయి దాటిన ముంబై స్టార్

**హైదరాబాద్, జనవరి 24 :** దేశవాళీ క్రికెట్ లో పరుగుల వరద పారిస్తున్న ముంబై స్టార్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి చెలరేగిపోయాడు. 2025-26 రంజీ ట్రోఫీలో భాగంగా హైదరాబాద్ తో జరుగుతున్న మ్యాచ్ లో అద్భుతమైన ద్విశతకంతో కదంతొక్కాడు. ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా సాగుతున్న ఈ పోరులో సర్ఫరాజ్ కేవలం 219 బంతుల్లోనే 227 పరుగులు చేసి ముంబైని పటిష్ట స్థితిలో నిలిపాడు. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ముంబై జట్టు ఆరంభంలో తడబడింది. 82 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన సర్ఫరాజ్.. ఆరంభంలో ఆచితూచి ఆడినా, ఆ తర్వాత తన సహజ సిద్ధమైన దూకుడుతో హైదరాబాద్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి 142 పరుగులతో నిలిచిన అతడు.. రెండో రోజూ అదే జోరు కొనసాగించాడు. కేవలం 206 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 19 ఫోర్లు, 9 భారీ సిక్సర్లతో 227 పరుగులు చేసి అవుటయ్యాడు. అతడి ఇన్నింగ్స్ తో ముంబై జట్టు 560 పరుగుల భారీ స్కోరు సాధించింది. హైదరాబాద్ జట్టుకు సారథ్యం వహిస్తున్న టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ ఈ మ్యాచ్ లో ప్రభావం చూపలేకపోయాడు. సర్ఫరాజ్ జోరు ముందు సిరాజ్ బౌలింగ్ తేలిపోయింది. అతడు కేవలం ఒక వికెట్ మాత్రమే దక్కించుకున్నాడు. తాజా ఇన్నింగ్స్ తో సర్ఫరాజ్ ఖాన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో ఐదో డబుల్ సెంచరీ నమోదు చేశాడు. అంతేకాకుండా 5 వేల పరుగుల మైలురాయిని కూడా అధిగమించాడు. 28 ఏళ్ల సర్ఫరాజ్ ఇప్పటివరకు 61 మ్యాచ్ ల్లో 91 ఇన్నింగ్స్ లు ఆడి 64కు పైగా సగటుతో 5,090 పరుగులు సాధించాడు. ఇందులో 17 సెంచరీలు, 16 అర్ధ సెంచరీలు ఉన్నాయి. విజయ్ హజారే, సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలతో పాటు రంజీలోనూ నిలకడగా రాణిస్తూ జాతీయ జట్టు సెలెక్టర్లకు గట్టి సవాల్ విసురుతున్నాడు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI

కరీంనగర్ | శనివారం 24 జనవరి 2026




# మార్చికి మారిన స్వయంభు మూవీ

కార్తీకేయ2తో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు నిఖిల్. కానీ ఆ తర్వాత వేసిన రాంగ్ స్టెప్స్ వల్ల ఇమేజ్ డ్యామేజ్ చేశాయి. 18 పేజెస్ పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా పైసల్ రాలేదు. ఇక స్పై, అప్పుడో ఎప్పుడో ఇప్పుడో భారీ డిజాస్టర్స్‌గా నిలవడంతో స్లో అండ్ స్టడీగా మూవీస్ చేస్తున్నాడు. నెక్ట్స్ పీరియాడిక్ వార్ డ్రామా స్వయంభుతో గట్టిగా కొట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ సినిమా కోసం గెటప్స్ ఛేంజ్ చేయడమే కాదు దాదాపు రెండేళ్లు ఈ సినిమాకే కమిటయాడు. స్వయంభు 170 రోజుల భారీ షెడ్యూల్ షూట్ కంప్లీట్ చేసుకుని ఈ మధ్యే గుమ్మడికాయ కొట్టేసింది టీం. ఈఏడాది ఫిబ్రవరి13న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు ఎనౌన్స్ చేశారు. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్స్. అయితే ఈ సినిమా రిలీజ్ కావడానికి సమయం దగ్గర పడుతున్నా టీం ప్రమోషన్స్ స్టార్ట్ చేయలేదు. జస్ట్ షూట్ కంప్లీటైన వీడియో తప్ప మరో అప్డేట్ లేదు. సంక్రాంతికి పోస్టర్స్ వేసినప్పటికీ.. రిలీజ్ డేట్ మాయం అయ్యింది. స్వయంభును అత్యంత భారీ బ్జడెట్ చిత్రంగా నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్. ఫిబ్రవరిలో స్వయంభు పోస్ట్ పోన్ అవడం పక్క. అయితే నెక్ట్స్ ఏ డేట్ కు వస్తాడనే దానిపై రాకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం మార్చి 23 లేదా ఏప్రిల్ 30న రిలీజ్ చేసే ఛాన్సు ఉందని సమాచారం. అటు నిఖిల్ కూడా ఈ సినిమాపై ఎంతో నమ్మకంపెట్టుకున్నాడు. స్వయంభు కోసం చాలా కష్టపడి గుర్రపు స్వారీలు, కత్తి యుద్దలు వంటివి నేర్చుకున్నాడు. మరి నిఖిల్ కు స్వయంభు మరొక పాన్ ఇండియా హిట్ ఇస్తుందో లేదో చూడాలి.

# చీకటిలో.. ఓ క్రైమ్ థ్రిల్లర్




**థియేటర్‌లో వరుస సినిమాలు అలరిస్తున్నా.. కొన్ని చిత్రాలు ఇప్పటికీ నేరుగా ఓటీటీ వేదికల్లో విడుదలవుతూ ఆసక్తిని పెంచుతున్నాయి. శోభిత ధూళిపాళ్ల కీలక పాత్రలో రూపొందిన తాజా చిత్రం 'చీకటిలో..'. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నేరుగా విడుదలైంది.**

నెల్లూరు సంధ్య (శోభిత ధూళిపాళ్ల) ఓ వార్తా ఛానల్‌లో యాంకర్. క్రైమ్ కథనాలను ప్రేక్షకులకు ప్రజెంట్ చేస్తూ ఉంటుంది. టీఆర్పీల కోసం కాకుండా వాస్తవాలను వెల్లడించాలన్నది ఆమె అభిమతం. అందుకు విరుద్ధంగా ఛానల్ వ్యవహరిస్తుండటం తో స్నేహితురాలు బాబీతో(అదితి) కలిసి సొంతంగా పాడ్‌కాస్ట్ ఛానల్ పెట్టాలని నిర్ణయించుకుంటుంది. అదే సమయంలో అమర్‌తో (విశ్వదేవ్ రాచకొండ) ప్రేమలో ఉంటుంది. ఇరు కుటుంబాలు పెళ్లి అంగీకరించిన ఆనందంలో ఉండగా.. బాబీ, అతని బాయ్ ఫ్రెండ్ దారుణంగా హత్యకు గురవుతారు. బాబీని అత్యాచారం చేసి చంపేస్తారు. ఆ హత్య చేసింది వాచ్‌మెన్ అని సంధ్య గుర్తించడంతో కేసు క్లోజ్ అయిపోతుంది. అప్పుడే సంధ్యకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వస్తుంది. తనని పట్టుకోలేక, ఓ అమాయకుడిని బలి పశువును చేశారంటూ అసలు హంతకుడు సంధ్యకు చెబుతాడు. దీంతో పోలీస్ ఆఫీసర్ రాజీవ్ (చైతన్య)తో కలిసి సంధ్య ఇన్వెస్టిగేషన్ మొదలు పెడుతుంది. అలా మొదలైన ఆమె ఇన్వెస్టిగేషన్ ప్రయాణం ఎన్ని మలుపులు తీసుకుంది? పాతికేళ్ల కిందట గోదావరి జిల్లాల్లో జరిగిన హత్యలతో ఈ హత్యకు ఉన్న సంబంధం ఏంటి? వీటి వెనుక ఎవరు ఉన్నారన్నది అసలు కథ. క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్లు తెలుగు ప్రేక్షకులకు కొత్తేమీ కాదు. వాటిని ఎంత ఆసక్తికరంగా, ఉత్కంఠతో చూపించామన్న దానిపైనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది. 'చీకటిలో' మూవీ కోసం దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి ఎంచుకున్న కథా వస్తువుకు పాడ్ కాస్ట్ అనే పాయింట్ జోడించి చెప్పడం కొత్తగా ఉంది. అలాగే చివరి వరకూ హంతకుడు ఎవరో తెలియకుండా సన్నివేశాలను రాసుకున్న తీరూ అలరిస్తుంది. అయితే, కథలో ఉన్న కీలక పాయింట్‌ను బలంగా ప్రజెంట్ చేయలేకపోయారు. పాతికేళ్ల కిందటి హత్యాచార ఘటనతో కథను మొదలు పెట్టిన దర్శకుడు.. ఓ క్రైమ్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుడు చూడబోతున్నాడనే హింట్ ఇచ్చేశాడు. టీవీ యాంకర్ నెల్లూరు సంధ్య నేపథ్యం, కుటుంబం, అమర్‌తో ప్రేమ ఇలా ఆమె ప్రపంచాన్ని పరిచయం చేస్తూ కాస్త నెమ్మదిగా కథలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ఎప్పుడైతే సంధ్య స్నేహితురాలు బాబీ హత్య జరుగుతుందో.. అప్పుడే అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో పోలీస్ ఆఫీసర్ రాజీవ్‌తో కలిసి సంధ్య సాగించే ఇన్వెస్టిగేషన్ నెమ్మదిగా సాగుతుంది. ఇదే తరహాలో మరో జంట హత్యకు గురవడంతో కథ, కథనాలు ఆసక్తికరంగా మారతాయి. స్పెషల్ ఆఫీసర్ ఆనందిని (ఇషా చావ్లా) రంగ ప్రవేశంతో కథలో వేగం పెరుగుతుందని అనుకుంటే.. కొత్తదనమేమీ ఉండదు. సంధ్య ఇన్వెస్టిగేషన్ చేస్తుంటే, ఉన్నతాధికారులు సైతం ఆమెను ఫాలో అవ్వడం ఏమంత ఆసక్తికరంగా అనిపించదు. పైగా పోలీసులు పెట్టిన హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి 'మరో హత్య చేసే లోపు నన్ను పట్టుకోండి' అంటూ హంతకుడే సవాల్ విసరడం కాస్త హాస్యాస్పదంగా ఉంటుంది. ఆ హత్యల వెనుక కారణం అంత బలమైనదిగా అనిపించదు. నెల్లూరు సంధ్య పాత్రలో శోభిత ధూళిపాళ్ల న్యాయం చేశారు. చైతన్య, ఇషా చావ్లా, సురేశ్, రవీంద్ర విజయ్, శ్రీనివాస్ వడ్లమాని తమ పాత్రల్లో ఒదిగిపోయారు. సాంకేతికంగా సినిమా బాగుంది. నిడివి కూడా తక్కువే. కథనం నెమ్మదిగా సాగినా.. కథను చివరి వరకూ ఆసక్తికరంగా చూపించడంలో శరణ్ కొప్పిశెట్టి విజయం సాధించారు.

# సునీతా విలియమ్స్‌ను కలిసిన ప్రకాశ్ రాజ్




కేరళలోని కోజికోడ్‌లో జరుగుతున్న సాహిత్య ఉత్సవం (ఒక అపురూప ఘట్టానికి వేదికైంది. భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను దిగ్గజ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కలుసుకున్నాడు. ప్రస్తుతం కేరళలో లిటరేచర్ ఫెస్టివల్ జరుగుతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చింది సునీత విలియమ్స్. అయితే ఇటీవలే నాసా నుంచి పదవీ విరమణ పొంది భారత పర్యటనకు వచ్చిన సునీతా విలియమ్స్‌తో గడిపిన క్షణాలను ప్రకాశ్ రాజ్ తన సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ జనరేషన్ అత్యంత ధైర్యవంతురాలైన మహిళను కలవడం తనకు దక్కిన గొప్ప గౌరవమని, ఈ జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని ప్రకాశ్‌రాజ్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారాయి.



# శశిరేఖ ఫుల్ వీడియో సాంగ్ విడుదల

సంక్రాంతికి విడుదలై, ప్రేక్షకులకు వినోదం పంచిన చిత్రాల్లో 'మన శంకరవరప్రసాద్ గారు' ఒకటి. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ ఇప్పటికే రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విజయోత్సాహంలో భాగంగా చిత్ర బృందం.. 'శశిరేఖ' ఫుల్ వీడియో సాంగ్ ను శుక్రవారం విడుదల చేసింది. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భీమ్స్ సంగీతం అందించారు. మధుప్రియతో కలిసి పాట కూడా పాడారు.

# మందు బాటిళ్లతోనే రీల్స్ చేయాలా?

## మందు డైలాగ్‌లతో రీల్స్ తగవన్న అనిల్ రావిపూడి

మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాలోని మధుపానం.. ధనాధన్' డైలాగ్ ఎంతటి సంచలనం సృష్టించిందో మనందరికీ తెలిసిందే, అయితే ఈ క్రేజ్‌ను చూసి మురిసిపోవాలా లేక ఆందోళన చెందాలా అన్న సందిగ్ధంలో ఉన్నామని అనిల్ రావిపూడి తన మనసులోని మాటను బయటపెట్టారు. చిరంజీవి ఆ డైలాగ్ చెప్పిన తీరుకు అభిమానులు ఫిదా అయ్యారు, అయితే ఆ క్రేజ్‌ను కొందరు నెటిజన్లు, చిన్నారులతో కూడా అలాంటి రీల్స్ చేయించడం ఇబ్బందికరంగా మారింది. దీనిపై అనిల్ రావిపూడి స్పందిస్తూ మన శంకర్ వర ప్రసాద్ గారు (చిరంజీవి) ఎప్పుడూ క్రమశిక్షణకు మారుపేరని, ఆయన సినిమాలోని డైలాగులను తప్పుడు మార్గంలో ప్రచారం చేయవద్దని కోరారు. సినిమా డైలాగులు పేలడం, అవి సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం సహజం. కానీ, ఒక మద్యపానానికి సంబంధించిన డైలాగ్ చిన్న పిల్లల నోట రావడం, వారు ఆ బాటిళ్లతో రీల్స్ చేయడం అనేది కాస్త ఆలోచించాల్సిన విషయమని అనిల్ రావిపూడి అభిప్రాయపడ్డారు. ఒక డైలాగ్ హిట్ అయినప్పుడు దాన్ని ఎంజాయ్ చేయడంలో తప్పులేదు. కానీ, అది సమాజానికి, ముఖ్యంగా చిన్నారులకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడదు, 'మందు బాటిళ్లతోనే రీల్స్ చేయాలా? టీ గ్లాసులతో చేయండి, కాఫీతో చేయండి.. తప్పులేదు. కానీ ఆల్కహాల్ జోలికి వెళ్లకండి' అని ఆయన సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారు, ఏ రకమైన వీడియోలు చూసి ప్రభావితం అవుతున్నారు అనేది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం సినిమా ప్రమోషన్ల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో అనిల్ రావిపూడి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 9666052221**

## దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవాలి

నేటి సాక్షి, కరీంనగర్: దివ్యాంగులకు ఉచితంగా అందించే పరికరాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి సరస్వతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన శారీరక వికలాంగులు, అంధులకు బ్యాటరీ వీల్‌చైర్లు, మొబైల్ బిజినెస్ ట్రైసైకిల్స్, హైబ్రిడ్ వీల్‌చైర్ అటాచ్‌మెంట్, దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్స్, ట్యాబ్స్ అందజేస్తామన్నారు. ఈనెల 30లోగా httpstgob-mmscgggovin/ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

**మరికల్ ఎంపీడీవో పృథ్వీరాజ్.....**



**నేటిసాక్షి,నారాయణపేట(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని రైల్వే స్టేషన్ వెళ్లే రహదారిలో శుక్రవారం నాడు జాతీయ ఉపాధి హామీ పనులను మరికల్ మండల ఎంపీడీవో పృథ్వీరాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కూలీలను ఆయన కోరారు. మరికల్ ఎంపీడీవో వెంట మరికల్ మండల ఏపీవో క్షేత్ర సహాయకులు, మరికల్ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద

## ఆటో బోల్తా.... ఒక్కరు మృతి....

**మరోకూలి మంజుల పరిస్థితి విషమం....**

**ఐదుగురికి తీవ్ర గాయాలు....**

**ధన్వాడ నుండి అప్పంపల్లి కి వస్తున్నా......**



**నేటి సాక్షి, నారాయణపేట (ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో కూలీల ఆటోలో ఎక్కి వస్తుండగా బోల్తా పడిన సంఘటనలో ఇద్దరు మహిళా కూలీలు అక్కడికక్కడే మృతి చెందినారు. ధన్వాడ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధన్వాడ మండల కేంద్రం నుండి కూలి పని కోసం శుక్రవారం నాడు ఆటోలో 25 మందిపైగా ఆటోలో ఎక్కి మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామానికి కూలి పని కోసం వస్తుండగా దన్వాడలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో పంది అడ్డం రావడంతో ఈ సంఘటన చోటుచేసుకుందని పోలీసులు వివరించారు. మృతి చెందిన ఇద్దరినీ పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రానికి తరలిస్తున్నట్లు వివరించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు తీవ్ర గాయాలైన మరో ఐదుగురిని నారాయణపేట జిల్లా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ధన్వాడ పోలీసులు తెలిపారు.

## సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిస్తాం




**నేటిసాక్షి, కరీంనగర్:** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిస్తామని ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో శుక్రవారం మంచిర్యాల చౌరస్తా నుంచి సుభాష్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అవకాశవాద పార్టీలను ఓడించాలని, అన్ని మున్సిపాలిటీల్లో పోటీచేసి సింహం గుర్తు జెండాలను ఎగురవేస్తామన్నారు. నాయకులు కురువెల్లి శంకర్, బొంకూరి సురేందర్, ప్రశాంత్‌కుమార్, అతికం రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సరస్వతీదేవి అర్చన



**నేటి సాక్షి, రాయికల్ (ఇమ్మడి విజయ్ కుమార్ ) :** వసంత పంచమి ఉత్సవాల్లో భాగంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో నెలకొల్పిన శ్రీ సరస్వతీ దేవి మండపం వద్ద శుక్రవారం దేవికి పూజలు నిర్వహించారు. వివిధ రకాల పువ్వులచే సరస్వతీ దేవి అర్చన పూజలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులచే సరస్వతీ దేవికి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ లక్కాడి రాజరెడ్డి, పి.శ్రీనివాస్, వి.గంగరాజం, రవీందర్, పి. రాజశేఖర్ పి.రమేష్,యండి రాజమహ్మద్, ఎ.పద్మ.జి.తరంగిణి,ఎ.రజిత, యస్.శోభ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు ..

- **ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు**



**నేటి సాక్షి తిరుపతి వెదురుకుప్పం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ 43 వ జన్మదిన వేడుకలు వెదురు కుప్పం మండలంలో జరిగింది రాష్ట్ర ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు అనంతరం మండలంలోని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వెదురుకుప్పం మండల అధ్యక్షులు మోహన్ మురళి, కార్యక్రమంలో పి హెచ్ సి డాక్టర్, సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి చెంగల్ రాయరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మనోహర్ నాయుడు, పార్లమెంట్ వాణిజ్య విభాగ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, మండల కార్య నిర్వాక కార్యదర్శి విక్రంరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజారెడ్డి,నాదముని రెడ్డి,దామోదర్ రెడ్డి, మనీ కంఠారెడ్డి ,గుణశేఖర్ విజయ నరసింహారెడ్డి, పచ్చికాపల్లం నాయకులు, రాజశేఖర్ వర్మ జయరామిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్,అనిల్,ఉదయ్, ప్రశాంత్, విశ్వనాథ్ యాదవ్,శేఖర్,అయ్యప్ప, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రగతి పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



**నేటి సాక్షి రాయికల్ (ఇమ్మడి విజయ్ కుమార్):** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో శ్రీ పంచమి వేడుకలు నిర్వహించారు. విద్య, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో సాగాయి. ఈ కార్యక్రమానికి జ్యోతిష్య జ్ఞానరత్న బ్రహ్మశ్రీ మునుగోటి రమేష్ శర్మ ఆధ్వర్యం వహించి అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులచే, మాతల చే కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం జరిపి, చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలే శేఖర్ మాట్లాడుతూ, "విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సంస్కారాలు, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలతో కూడిన సంపూర్ణ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాలి. అలాంటి లక్ష్యంతోనే ప్రగతి ఉన్నత పాఠశాల ప్రతి సంవత్సరం శ్రీ పంచమి వేడుకలను నిర్వహిస్తూ, విద్యార్థుల్లో జ్ఞానదీప్తిని వెలిగిస్తోంది. సామూహిక అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే కొత్తగా చేరారో వాళ్లకు ఫ్రీ అడ్మిషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ శేఖర్ ,పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ శ్రీ పంచమి వేడుకలు అందరిలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాయి.

## గ్రామపంచాయితీగా ఏర్పాటు చేయాలని వినతి



**నేటి సాక్షి - రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ అనుబంధ గ్రామం "పల్లె" గ్రామస్థులు శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని పార్టీ కార్యాలయంలో కలిసి తమ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయితీ గా ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ ఆర్మూరి లక్ష్మి నారాయణ,పెద్ద మనిషి దువ్వక నర్సయ్యలు మాట్లాడుతూ చెర్ల కొండాపూర్ గ్రామానికి అనుబంధంగా ఉన్న పల్లెకు గ్రామ పంచాయతీ కి 1 కి.మీ పైగా దూరం ఉన్నదని,దాదాపు 500 మందికి పైగా జనాభా ఉన్న "పల్లె"గ్రామ వాసులు పెన్షన్ దారులు,రేషన్ కోసం, ఇతరత్ర గ్రామ సమస్యల పరిష్కారం కోసం చెర్ల కొండాపూర్ వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నామని,పల్లె ను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కోరినట్లు వారు తెలిపారు. అనంతరం గ్రామ నాయకులు, మహిళలు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘంఉప అధ్యక్షులు నారాయణ,క్యాషియర్ పల్లికొండ శివ,మాజీ అధ్యక్షులు నర్సయ్య, రాజేష్,రమేష్,రాజు,రాజయ్య, లింగమూర్తి,చిన్న రాజాం,మహిళా సంగమ్ అధ్యక్షులు నాగలక్ష్మి,రాజేశ్వరి, లావణ్య, మమత, సువర్ణ, రూప, సుజాత, లలిత, పల్లె ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు



**నేటి సాక్షి-మేడిపల్లి:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మేడిపల్లిలో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కృష్ణ ఆదిత్య, ఆదేశాల మేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దీని యొక్క ముఖ్య ఉద్దేశం ఏంటంటే ప్రభుత్వం ఎన్నో లక్షలు వెచ్చించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికై పాటు పడుతుంది కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు డిజిటల్ బోర్డులు ఏర్పాటు ఒకమంచి ఉద్దేశంతో ప్రభుత్వ కళాశాల పిల్లలు కూడా ఐఐటి నీట్ వంటి జాతీయస్థాయి పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించే విధంగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది వీటన్నింటి గురించి తల్లిదండ్రులకు తెలియజేయడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పెంచడం విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడడం అత్యుత్తమ ఫలితాలు సాధించడం దీని యొక్క ఉద్దేశం ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై రమేష్ బాబు, అధ్యాపకులు గుర్రాల సాయి కృష్ణ,రాంబాబు, అనీష్, రాజు, ప్రసాద్,అరుణ్, మల్లీశ్వరి,నాగేశ్వరి,లక్ష్మణ్, లు పాల్గొన్నారు.

## జగిత్యాలలో వసంత పంచమి వేడుకలు

- **సరస్వతి, లలితమాత ధన్వశీతరి ఆలయాల్లో సరస్వతీ పూజలు**

**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు):** జగిత్యాల జిల్లాలో వసంతపంచమి సందర్భంగా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.ముఖ్యంగా సరస్వతి మాతకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల సమీపంలోని నూకపల్లిలోనీ సరస్వతి ఆలయంలో అమ్మవారికి చిన్నారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, మాకు మంచి చదువులు ఆబ్బేలా దీవించాలని పుస్తకాలు పెట్టి మొక్కుకున్నారు. పొలాస లలితమాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో మహిళలు శ్రీచక్రాలకు కుంకుమ పూజలు చేశారు. లలితసాహస్ర నామ పారాయణం చేసి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారూ. శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో వసంత పంచమినీ పురస్కరించుకొని శ్రీ సూర్య ఆంజనేయ స్వామి ఉపాలయానికి శుక్రవారం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ధనలక్ష్మి ఉత్సవ మూర్తికి పంచామృతాభిషేకము, తామర పువ్వులతో అమ్మ వారికి ధనలక్ష్మి యాగం, కుంకుమ పూజ అనంతరం లక్కి డ్రా తీసి ముగ్గురు మాతలకు చీరలు ఇచ్చారు. అలాగే గుట్ట రాజేశ్వర స్వామి సన్నిధిలో శివ పురాణ ప్రవచనం నాల్గవ రోజు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర్ శర్మ శివ పురాణం గురించి ఆసక్తికరంగా వివరించారు. ఈ కార్యక్రమములో ఫౌండరి ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజంగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, ఆలయ ప్రెసిడెంట్ ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, చెల్లం స్వరూప, మహేందర్, సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, రమేష్ రెడ్డి,తావుట్ రాంచంద్రం, ఉటూరి కళ్యాణి, ఉటూరి హరీష్, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి, సహాయ కోశాధికారి వడ్లగట్ట గోపి, ధర్మకర్తలు వొడ్నాల లత, భారతాల గీత, సభ్యులు జయ



శ్రీ, సుజాత, శ్రీ నిజ, రంగ స్వప్న,పాంపట్టి సులోచన, వనజ, ఉటూరి అర్చన, శైలజ, జంగిలి విజయ, రజిత, ప్రసన్న, హర్షిణి, జమున, భాగ్య లక్ష్మి, తిరుపతి, అర్చకులు గుంటి జగదీశ్వర్, అజయ్ శర్మ, ప్రణయ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వసంత పంచమి వేడుకలు..



నేటి సాక్షి, నారాయణపేట ఇమామ్ సాబ్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రం కేంద్రంలోని రాయచూరు

- ఘనంగా పూజలు....
- భక్తులకు అన్నదాన కార్యక్రమం.....

వెళ్లే రహదారిలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ సరస్వతి దేవి దేవాలయంలో శుక్రవారం నాడు వసంత పంచమి సందర్భంగా ఘనంగా పూజా కార్యక్రమాలను భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి దేవి మాతకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఎల్. శివప్రసాద్ అద్వారంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవలయ కమిటీ సభ్యులు మరికల్ గ్రామస్తులు, అఖిలపక్ష నాయకులు అమ్మవారి దర్శించుకున్నారు. అదేవిధంగా ధన్వాడ మండల కేంద్రంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రమాదంలో గాయాలైన వారికి మెరుగైన వైద్యం అందించాలి

- మహబూబ్నగర్ ఎంపీ.డీకే. అరుణమ్మ.....

నేటి సాక్షి,నారాయణపేట(ఇమామ్ సాబ్ ): నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పాత పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం నాడు జరిగిన ప్రమాదవశాత్తు ఆటో బోల్తా.. ప్రమాదంలో ఒకరు మృతి, మిగతావారికి తీవ్ర గాయాల అయినవారి సమాచారంను ఎంపీ డీకే. అరుణమ్మ తెలుసుకున్నారు. అందుకున్న వెంటనే నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడిన ఎంపీ డీకే. అరుణమ్మ తెలుసుకున్నారు. గాయపడిన వారి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరిండెంట్ ను కోరారు.

## గాయాలైన వారిని పరిశీలన....

ఆటో బోల్తా జరిగిన సంఘటనలో గాయాలైన వారిని శుక్రవారం నాడు నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆదేశాల మేరకు ఆసుపత్రిలో గాయలైన వారిని సహాయకులు చిట్టెం మాధవరెడ్డి,కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.



# ఎన్నికల బరిలో బీజేపీ అభ్యర్థిగా గాయత్రి రమేష్ గౌడ్



నేటి సాక్షి, రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి(సుధాకర్ గౌడ్): రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు జనరల్ స్థానానికి భారతీయ జనతా పార్టీ తరఫున శ్రీమతి గండేటి గాయత్రి రమేష్ గౌడ్ ఎన్నికల బరిలో పోటీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయని, ప్రజల ఆశీర్వాదంతో గెలుపుపై పూర్తి ధీమాతో ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. తమ రాజకీయ ప్రస్థానం భారతీయ జనతా పార్టీతోనే ప్రారంభమైందని, పార్టీ సిద్ధాంతాలు, దేశాభివృద్ధి పట్ల నిబద్ధత, భారతీయ సంస్కృతి-సంప్రదాయాల పరిరక్షణ వంటి అంశాలపై విశ్వాసంతో రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. బీజేపీ మండల్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తూ, మహిళల సాధికారత కోసం కృషి చేసినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించడంలో చురుకుగా పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామానికి వెళ్లి మహిళలకు అవగాహన కల్పిస్తూ పార్టీ విజయానికి తోడ్పడ్డానని పేర్కొన్నారు. మండల పరిధిలో మహిళలకు రాజకీయంగా అవకాశం ఇస్తే తమ శక్తిని నిరూపించుకుంటామని, 14వ వార్డులోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని గాయత్రి రమేష్ గౌడ్ తెలిపారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి తోడ్పడటమే తన ఎన్నికల బరిలో నిలబడడానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.

# మరకత శివాలయంల హీరో సుమన్ ప్రత్యేక పూజలు




నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి సుధాకర్ గౌడ్: శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దపు మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శుక్రవారం సినీ హీరో సుమన్ ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాయిశివ, ప్రమోద్ ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయనకు అర్చకులు వేదశ్వీరచనం అందజేశారు. ఆలయ ధర్మకర్త వీడియోరావు, ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి, చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, గౌరవాధ్యక్షుడు సదానందం గౌడ్, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, డబ్బింగ్ ఆర్టిస్ట్ కృష్ణవేణి, హీరోని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ పురాతన శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో అనుభూతినిచ్చిందని తెలిపారు. మరల సమయం చూసుకొని కుటుంబ సభ్యులతో కలిసి శివాలయానికి వచ్చి స్వామివారికి అభిషేకం చేసుకుంటానని పేర్కొన్నారు. కాలభైరవుడి ముందు గల కోరిన కోరికలు తీర్చే రాయిని హీరో సుమన్ దైవ భక్తితో పట్టుకోగానే కుడి వైపు తిరిగింది. భక్తులు, ఆయన అభిమానులు ఒక్కసారిగా సుమన్ ను చూడగానే హీరోతో ఫోటోలు దిగి ముచ్చటపడ్డారు. అన్నదాన సత్రంలో ఆలయ నిర్వాహకులతో కలిసి భోజనం చేసి నగరానికి తిరుగు ప్రయాణమయ్యారు.

# బీఆర్ఎస్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి మృతి..

- డి.ఎస్. రెడ్యా నాయక్ సన్నిహితుడి మరణంతో నేరడ
- గ్రామంలో విషాద ఛాయలు

భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యా నాయక్



నేటి సాక్షి మహబూబాబాద్ (భూక్యా రవినాయక్) : కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు, కురవి ఆంధ్ర బ్యాంక్ సొసైటీ చైర్మన్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్డి నాయక్‌కు అత్యంత సన్నిహితుడైన దొడ్డ గోవర్ధన్ రెడ్డి పరమపదించారు. ఆయన మృతి వార్త వెలువడగానే నేరడ గ్రామంతో పాటు కురవి మండలమంతా తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

సామాజిక, రాజకీయ రంగాల్లో గోవర్ధన్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. పార్టీ కార్యకర్తగా మొదలై, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది. గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన నేతగా స్థానికులు ఆయనను గుర్తుచేసుకుంటున్నారు. గోవర్ధన్ రెడ్డి భౌతికాయానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్డి నాయక్ స్వయంగా హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన చిరకాల మిత్రుడిని కోల్పోయిన బాధ తన మాటల్లో స్పష్టంగా కనిపించింది. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ నివాళుల కార్యక్రమంలో బజ్జూరి పిచ్చి రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోతు పద్మావతి, రవి నాయక్, గుండోజు శ్రీనివాస్, చేరెడ్డి భిక్షం రెడ్డి, తాళ్లపల్లి రఘు, ముండ్ల రమేష్, నామ సైదులు, ఎండి అయూబ్ పాష, కొండపల్లి శ్రీదేవి, డాక్టర్ రవీందర్, జాటోత్ ఈశ్వరి, బానోతు రమేష్, మంగీలాల్, సింగ్ నాయక్ తదితర ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గోవర్ధన్ రెడ్డి మృతి తీరని లోటని, ఆయన సేవలు నేరడ గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు నేతలు కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# వసంత పంచమి మహోత్సవం



నేటి సాక్షి -మేడిపల్లి భీమారం మండలం మన్నె గూడెం గ్రామంలో వసంత పంచమి పురస్కరించుకొని పాఠశాల యందు గల శ్రీ సరస్వతీ మాత కు పాఠశాల యాజమాన్యం పురుహితులతో సరస్వతి మాత కి పూజా కార్యక్రమాలు నిర్వహించి నాలుగు సంవత్సరాల లోపు పిల్లలకు అక్షరాభ్యాసాన్ని చేయించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, దాసరి పరంధామ్, పాల్గొని ఈరోజు వసంత పంచమి రోజున సరస్వతి మాత పుట్టినరోజు కాబట్టి ఈరోజు మనందరం కూడా సరస్వతి తల్లికి పూజలు నిర్వహించారు అలాగే పిల్లలకు మాత అనుగ్రహం కలిగి ఉండాలని పిల్లలు ఉన్నత స్థానంలోకి వెళ్లాలని వారికి, ఆయురారోగ్యాలు కలగ చేయాలని కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పిల్లలు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాఠశాల యొక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మరికల్ సీఐగా భగవంతు రెడ్డి



నేటి సాక్షి, నారాయణపేట (ఇమామ్‌సాబ్): నారాయణపేట జిల్లాలోని మరికల్ సీఐగా ఎం.భగవంతు రెడ్డి బాధ్యతలను శుక్రవారం నాడు స్వీకరించారు. గతంలో సీఐగా ఇక్కడ పనిచేసిన రాజేందర్‌రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి బదిలీ అయినట్లు అధికారులు వివరించారు.

# డీసీసీ కార్యాలయానికి మాజీ

## డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావుకు ఘన సన్మానం



నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ పట్టణంలోని డీసీసీ కార్యాలయానికి తొలిసారిగా విచ్చేసిన మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు గారిని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపాలిటీ ఎన్నికలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. పార్టీని మరింత బలోపేతం చేయడం, ఎన్నికల్లో విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై కీలక అంశాలను పంచుకున్నారు.

# మోటార్ వైరు దొంగల అరెస్టు



నేటి సాక్షి జగిత్యాల (ఇమ్మడి విజయ్ కుమార్ ) : జగిత్యాల పట్టణ శివారు ప్రాంతమైన హస్నాబాద్ - చలిగల్ గ్రామాల సరిహద్దులో డిమార్ట్ ఎదురుగా ఉన్న పెట్రోల్ బంక్ అనుకొని రైతులు ఒక షెడ్డులో ఎనిమిది క్వింటాళ్ల వరి ధాన్యాన్ని నిల్వ ఉంచగా అందులో నుండి దాదాపు 6 క్వింటల్లా వరి ధాన్యం ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం రైతులు కాపు కాసి దొంగలను పట్టుకున్నారు. వారి వద్ద దాదాపు 50 వ్యవసాయ బావి మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్ లభ్యమైంది. గత కొన్ని రోజులుగా చలిగల్, హస్నాబాద్, ఉప్పర్ పెట్ శివారు ప్రాంతాల రైతులకు సంబంధించి 50 నుండి 100 మోటార్లు చోరీకి గురయ్యాయయనిఒక్కో వ్యవసాయ బావి మోటార్ మరియు వైరు విలువ 30 వేల వరకు ఉంటుందని దాదాపు రైతులకు లక్షలలో నష్టం జరుగుతుందని వారికి అవి అమ్మితే కేవలం వారికి వచ్చే 3000 కోసం మమ్మల్ని లక్షలలో నష్టాలపాలు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు రైతులు పేర్కొన్నారు.

# రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

## జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపా రాణి



నేటి సాక్షి తొగుట.. వడ్డే నరసింహులు: ఎల్లారెడ్డి పేట ,గోవర్ధనగిరి గ్రామాలలో డీఏవో స్వరూపా రాణి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. రైతులు ప్రభుత్వ పథకాలు పొందడానికి వీలుగా తమ భూమి వివరాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి మోహన్ ఏఈఓలు దేవేందర్, నాగార్జున ఆయాగ్రామాల రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన పథకాలు అయినటువంటి పిఎం కిసాన్(2000) డబ్బులు, సబ్సిడీ పై ఇస్తున్న ఎరువుల బస్తాలు,పంట దిగుబడి కొనుగోళ్లకు మద్దతు ధర మరియు పంట రుణాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నంబరు తప్పనిసరి కావున ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని సూచించారు .ఈ రిజిస్ట్రేషన్ ద్వారా ప్రతి రైతుకి ఆధార్ నంబర్ వలె ప్రత్యేక రైతు గుర్తింపు నంబర్ ఇవ్వబడును.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ



నేటి సాక్షి మంచిర్యాల: తెలంగాణం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ కోటపల్లి ఎస్ ఐ రాజశేఖర్ చేతుల మీదుగా క్యాలెండరన్ ఆవిష్కరించారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రచురిస్తూ వాటి పరిష్కారానికి కృషిచేస్తున్న తెలంగాణం యాజమాన్యాన్ని, జర్నలిస్టులను అభినందించారు. ఎస్ ఐ రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణం దిన పత్రిక సమాజంలో ఒక శక్తి వంతమైన సమాచార మాధ్యమంగా పని చేస్తుందని, ప్రజల సమస్యలను, ప్రభుత్వానికి చెరవేయడంలో పత్రిక కీలక పాత్ర పోషి స్తుందన్నారు. నిష్పక్షపాతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో నేటి సాక్షి రిపోర్టర్ రవీందర్ పాల్గొన్నారు

## నేతాజీ జయంతి వేడుకలు

**భారత్ సురక్ష సమితి**



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు):** భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాజూ రాజు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ చౌరస్తా వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాజూ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లీ కాశీ నాదం, జిల్లా అధ్యక్షులు సామాజిక సమరసత చిట్ల గంగాధర్ ,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మ, కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు పిహెచ్చి కోశాధికారి మామిడాల రాములు బొందుకూరి శ్రీనివాస్ శ్రీనివాస్ ఎడమల వెంకట్ రెడ్డి ఆర్ఎస్ఎస్ వీరన్న గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్ పెండెం గంగాధర్ చిలుక రాజన్న కేఆర్ కృష్ణ హైదరాబాద్ గాజోజు సంతోష్ కుమార్ సిరిపురం గంగారం రాపర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటీష్ గడగడలాడించిన నేతాజీ

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**ఘనంగా జయంతి వేడుకలు**



**నేటిసాక్షి, కరీంనగర్:** సాయుధ పోరాటం ద్వారా బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ సుభాష్నగర్లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయుధ పోరాటంతోనే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని నమ్మిన నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్ సంస్థను స్థాపించారని, ఆంగ్లేయులు అనేకసార్లు జైల్లో నిర్బంధానికి గురిచేసి ఇబ్బందులు పెట్టినా నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా పోరాడిన గొప్పవ్యక్తి అన్నారు. ఈ దేశ ప్రజల కోసం అహర్నిశలు పోరాడిన ధీరుడని, వారి ఆశయాలను, సిద్ధాంతాలను నేటి యువత పుణికి పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, నాయకులు బానోతు శ్రావణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, గంట కళ్యాణి శ్రీనివాస్, మహమ్మద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## 'వెలిచాల'ను విమర్శించే నైతికత లేదు




**నేటిసాక్షి, కరీంనగర్:** పూటకో పార్టీ మార్చే మాజీ మేయర్ సునీల్రావు వెలిచాల రాజేందర్ రావును విమర్శించే నైతికత లేదని టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముల్కల ప్రవీణ్ సూచించారు. కరీంనగర్లోని డీసీసీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారం ఎటుంటే ఆ పార్టీ వైపు మారే నైజం సునీల్రావుదని, ఆయన రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో గుర్తుచేసుకోవాలన్నారు. నాయకులు కుంబాల రాజ్కుమార్, సిరికొండ శివప్రసాద్, ఇరుమల్ల మల్లేశం పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్కు సన్మానం



**నేటి సాక్షి, కొమురం భీం ఆసిఫాబాద్:** అసిఫాబాద్ బ్రహ్మంగారి ఆలయ ఆవరణలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ ఇరుకుల్ల మంగ, డైరెక్టర్ వైరగారే మారుతి పటేల్లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం నాయకులు భాస్కరాచారి, తూమోజు సురేష్ చారి, బట్టుపల్లి అశోక్, వెంకటయ్య, నల్గొండ తిరుపతి, కస్తూరి రమేష్, బట్టుపల్లి రమేష్, చిలుకూరి మహేష్, కస్తూరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకురాలు మృతి



**నేటి సాక్షి చిలుకూరు:** చిలుకూరు గ్రామంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మండలంలోని నారాయణపురం జిల్లా పరిషత్ పాఠశాల జీహెచ్ఎమ్ గుజ్జుల నరసింహారెడ్డి తల్లి రోశమ్మ(82) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందినారు. ఆమే మృతి పట్ల గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఎంఈవో గురవయ్య, జీహెచ్ఎమ్లు, ఉపాధ్యాయులు కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, టీడీపీ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## వసంత పంచమి వేడుకలు



**నేటి సాక్షి చిలుకూరు :** చిలుకూరు సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే వసంత పంచమి వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని నవభారత్ పాఠశాలలో విద్యార్థులతో విఘ్నేశ్వర సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి చిన్నారుల కు అక్షరాభాస్యం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బెల్లంకొండ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పూల వాసు, యాదగిరి, బాల బోయిన విజయ అనంతరపు కళ్యాణి మొక్క యమున ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అదే విదంగా మండలంలోని పలు అంగన్వాడీ పాఠశాలలో సాముహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి చిన్నారులకు పౌష్టికాహారం అందజేశారు.

# రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి
- ఫిబ్రవరి 12న దేశవ్యాప్త జాతీయ సమ్మెలో భారీగా పాల్గొనాలి
- సిపిఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ




**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు):** దేశ. ప్రధాని నరేంద్రమోది పాలనలో ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు అవాలంబిస్తూ కొత్త సమస్యలను తీసుకువస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ ప్రభుత్వ తిరుపై మండిపడ్డారు.సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన శుక్రవారం జగిత్యాల పట్టణంలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు లేల్లెల బాలకృష్ణ హాజరైయారు.

**ఈ సందర్బంగా బాలకృష్ణ మాట్లాడుతూ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రాఫ్జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని తెలిపారు.పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారనీ బాలకృష్ణ ధ్వజమేత్తారు.ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారూ. కానీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.25 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుందని, కేంద్ర ప్రభుత్వము గత చట్టంలో 90 శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10% మాత్రమే ఇవ్వాల్సి ఉండే. కానీ ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వవు బ్రేక్ అవుతాయన్నారు .

ఈ విధంగా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతుంధోనని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారు. దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కు నీ సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చింది. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ రైతులు పెద్ద ఎత్తున సంవత్సర కాలంగా పోరాటం చేసి అనేకమంది అమరులై నరేంద్ర మోడీ మెడలు వంచి రెండు చేతుల క్షమాపణ చెప్పించిన ఘనత రైతు పోరాటం ప్రజలది అన్నారు. వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఇందూరి సులోచన, కోమటి చంద్రశేఖర్, సిఐటియు జగిత్యాల జిల్లా,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొని మాట్లాడారు, సిఐటియు జగిత్యాల జిల్లా కోశాధికారి వెలమలపల్లి వెంకటాచారి జిల్లా కమిటీ సభ్యులు కుంచెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టులో రాజకీయ ఉద్రిక్తత..



- అర్చకుల ధర్నాతో స్థంభించిన దర్శనాలు
- ఆలయ ఈవో తన ఇష్టానుసారం తిడుతున్నాడు..
- గత మూడు నెలలుగా అనేక ఇబ్బందిగా ఎదుర్కొంటున్నామని ఆవేదన

**నేటి సాక్షి - జగిత్యాల (ఇమ్మడి విజయ్ కుమార్ ) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం అర్చకులు ధర్నాకు దిగడంతో దర్శన వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. క్యూ లైన్లలో వేలాదిమంది భక్తులు నిలిచిపోగా, చివరకు అర్చకులు లేకుండానే స్వామి దర్శనం చేసుకుని పలువురు భక్తులు వెనుదిరిగారు. ఈ ఘటనకు నేపథ్యంగా, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరామ్ చందర్ ఈరోజు కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయితే ఈ సందర్భంగా "అంతమందిని లోపలికి ఎవరు పంపించారు?, ఎందుకు ప్రత్యేక పూజలు చేశారు?" అంటూ ఆలయ ఈఓ అర్చకులపై నోటికి వచ్చినట్టు దూషించారని ఆరోపిస్తూ అర్చక బృందం ఆందోళనకు దిగింది. తమను అవమానకరంగా మాట్లాడటం, విధి నిర్వహణలో అడ్డంకులు సృష్టించడం సహించబోమని అర్చకులు స్పష్టం చేశారు. ఆలయ పరిపాలన తీరుపై నిరసనగా విధులు బహిష్కరిస్తూ ధర్నా చేపట్టడంతో దర్శనాలు నిలిచిపోయాయి. అర్చకుల ఆందోళనతో ఆలయ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండటంతో వెంటనే సమస్యను పరిష్కరించాలని భక్తజనం, స్థానికులు దేవాదాయ శాఖ అధికారులను కోరుతున్నారు. పరిస్థితిపై సమాచారం అందుకున్న అధికారులు అర్చకులతో చర్చలు జరిపే ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే సమస్యకు తక్షణ పరిష్కారం లభించకపోతే ఆందోళన మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని సమాచారం.

# జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల సమావేశం..



- కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డిని ఇబ్బందులకు గురిచేయడం సరికాదు...
- బి ఆర్ ఎస్ ప్రతిపక్షంగా రాష్ట్రవ్యాప్తంగా ఘోరంగా విఫలమైంది..
- జగిత్యాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో..? ఆ విషయంలో కోర్టుకు కూడా స్పష్టత ఉండదు
- కేటీఆర్ పై డ్రగ్స్ తీసుకున్నాడని కాదు డ్రగ్స్ సరఫరా చేశాడనే కేసు కూడా నమోదు చేయాలి..
- పార్లమెంట్ పరిధిలో ఉన్న నిజామాబాద్ కార్పొరేషన్ మరియు అన్ని మున్సిపాలిటీలు గెలుస్తాం... అరవింద్

**నేటి సాక్షి - జగిత్యాల (ఇమ్మడి విజయ్ కుమార్ ):** జగిత్యాల పట్టణంలోని పి ఎం ఆర్ గార్డెన్ లో శుక్రవారం నిజామాబాద్ ఎం. పి. అరవింద్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతి మున్సిపాలిటీకి జిల్లస్థాయిలో ఐదుగురు ఇన్చార్జి ల నియామకం చేశామని అన్నారు. ప్రతిపక్ష పార్టీగా బి ఆర్ ఎస్ పార్టీ విఫలమైందని. అది మనం వినియోగించుకోవాలని కార్యకర్తలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. కేటీఆర్ పై డ్రగ్స్ తీసుకొన్నాడు అనే కాదు డ్రగ్స్ సరఫరా చేశాడు అనే కేసు కూడా పెట్టాలని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే ఏ పార్టీ లో ఉన్నారో ఎవరికి అంతు చిక్కడం లేదని ఏద్దేవా చేసారు. ఆయన విషయంలో కోర్టు కూడా ఆలోచనలో పడేవిధంగా ఉందని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే నన్ను కేవలం నియోజకవర్గ అభివృద్ధి విషయం లో మాత్రమే కలిశారని అందులో ఎలాంటి ఊహాత్మకతాకు తావు లేదని, కాంగ్రెస్ సి ఎం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీనీ కూల్చిన బిఆర్ ఎస్ జెండా గద్దెలు కూల్చివేయండి అనటంతో ఆయన ఏపార్టీ వారో తెలియక నల్గొండ కాంగ్రెస్ నాయకులు అయోమయంలో ఉన్నారన్నారు. జీవన్ రెడ్డి నీ కాంగ్రెస్ ఇబ్బందులకు గురిచేయడం సరికాదు జగిత్యాల లో విచిత్ర రాజకీయం నడుస్తుందని. ఎవరికి అర్థం కావటం లేదని. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కార్పొరేషన్ తో పాటు అన్ని మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# దేశం కోసమే నేతాజీ జీవితం అంకితం

**నేటి సాక్షి - జగిత్యాల ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** దేశం కోసమే నేతాజీ జీవితం అంకిత మని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజాంగి నందయ్య మరియు తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లు అన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి శుక్రవారం జిల్లా కేంద్రంలోని నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేశాడన్నారు. ప్రపంచం మొత్తం నేడు భారత్ వైపు చూస్తోందన్న ఆయన.. నేతాజీ కలలు ఇంకా నెరవేరలేదని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. నేటి యువత కలిసి ఆయన ఆశయాలను సాధించాలని , నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని వ్యాప్తి చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ గ్రూప్ అధినేత కొండా లక్ష్మణ్ , హరి అశోక్ , మాన మహేష్ గ, సింగం గంగాధర్, సింగం భాస్కర్ కళాశాల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.



# నిద్రపోతున్న నిఘా నేత్రాలు.. భద్రత గాలికే వదిలేశారా..

- నల్ల బెల్లం, గంజాయి, వరుస దొంగతనాలు - నిఘా లోపమే కారణమా..?
- పెద్దనాగారం స్టేజ్ వద్ద ద్విచక్ర వాహన దొంగతనం.. ఏడాది
- గడిచినా ఆచూకీ లేదు..!

సీసీ కెమెరాలే రక్షణ.. లేకుంటే నేరాలకు అడ్డుకట్ట ఎలా..?

**నేటి సాక్షి మహబూబాబాద్ (భూక్యా రవి నాయక్) :** నరసింహులపేట మండల పరిధిలో నల్ల బెల్లం, గంజాయి అక్రమ రవాణా, వరుస దొంగతనాలపై ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ అక్రమాలకు ప్రధాన కారణం గ్రామాల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడమేనని స్థానికులు చర్చించుకుంటున్నారు. భద్రత కోసం ఏర్పాటు చేసిన నిఘా వ్యవస్థ నిర్వీర్యంగా మారడంతో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. పెద్దనాగారం స్టేజ్ సమీపంలో సుమారు ఏడాది క్రితం జరిగిన ద్విచక్ర వాహన దొంగతనం ఘటన ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం దీనికి నిదర్శనమని గ్రామస్తులు చెబుతున్నారు. ఆ ఘటన సమయంలో సీసీ కెమెరాలు పనిచేసి ఉంటే దొంగతనానికి సంబంధించిన కీలక సమాచారం లభించేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కానీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన సమాచారం దొరకలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో, స్టేజ్‌ల సమీపంలో, రహదారుల వెంట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ అవి నిర్వీర్యంగా ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. నిఘా లేకపోవడం వల్లే నల్ల బెల్లం, గంజాయి తరలింపులు, చిన్నచిన్న దొంగతనాలు నిర్భయంగా జరుగుతున్నాయన్న చర్చ సాగుతోంది. ప్రజల భద్రతకు సీసీ కెమెరాలే ప్రధాన రక్షణగా మారాయని, అవి



సక్రమంగా పనిచేస్తే దొంగతనాలు, అక్రమ కార్యకలాపాలు గణనీయంగా తగ్గుతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అందుకే మండల వ్యాప్తంగా పనిచేయని సీసీ కెమెరాలను తక్షణమే మరమ్మతులు చేసి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# మాతృ వృక్షం. వసంత పంచమి వేడుకలు



**నేటి సాక్షి - జగిత్యాల ( ఇమ్మడి విజయ్ కుమార్ ) :** ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల జగిత్యాల లో శుక్రవారంలిమాతృ వృక్షం మరియు వసంత పంచమిలి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకొని, ప్రతి జీవరాశిని గౌరవిస్తూ వాటిని కాపాడాలని తెలిపారు. వృక్షాలను సంరక్షించినట్లైతే బావి తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చునని తెలిపారు. మానవ మనుగడకు కారణమైన వృక్ష ,జంతు జాతులను సంరక్షిస్తూ ప్రకృతిని కాపాడాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఉన్న రావి చెట్టును మాతృ చెట్టుగా ప్రకటించారు. విద్యార్థులచే పుడమి తల్లి పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహేష్ అతిథిగా హాజరై మాట్లాడుతూ మొక్కలను విరివిగా నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఆడెపు శ్రీనివాస్, గోవర్ధన్, సురేందర్ ,శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే బిఎల్ఆర్ జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలలో
- ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిఎస్పీ రాజశేఖర్ రాజు

# నరసింహులపేటలో ఇసుక మాఫియా రాజ్యం

- ఒక్క కూపన్‌తో ఐదు-ఆరు ట్రిప్పులు!

రైతు, చిన్న ట్రాక్టర్ యజమాని కేసులు

- పెద్ద మాఫియా లీడర్లపై ఏ చర్య లేదు!
- మండల ప్రజల మధ్య చర్చ: అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?



**నేటి సాక్షి ,మహబూబాబాద్(భూక్యా రవినాయక్) :** నరసింహులపేట మండల కేంద్రంలో ఇసుక అక్రమ రవాణా రోజురోజుకీ పెరుగుతున్న పరిస్థితి ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. స్థానికులు చెబుతున్నట్టు, ఒక్క ఇసుక కూపన్‌తో మాఫియా ఐదు నుంచి ఆరు ట్రిప్పులు సులభంగా ఇసుకను తోటలకు, బృహత్తర మార్కెట్లకు తరలిస్తున్నారు. మండల ప్రజల గుసగుసల ప్రకారం, చిన్న ట్రాక్టర్ యజమానులు లేదా సన్న కారు రైతులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నా, పెద్ద ఇసుక మాఫియా లీడర్లపై ఏ విధమైన కేసులు నమోదవడం లేదు. "అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?" అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాంత ప్రజల వద్ద నుండి లభించిన సమాచారం ప్రకారం, ఇసుక దందా చాలా రహస్యంగా, శాంతమైన రాత్రి సమయాల్లో జరుగుతోంది. ట్రిప్పులు సాధారణంగా మినహాయింపుగా నిర్వహించబడుతున్నాయి, దాంతో స్థానికులకు గమనించడానికి చాలా కష్టం. ప్రజల ఫిర్యాదులు, చర్చలు అధిక అధికారులు వద్ద చేరినప్పటికీ, నిత్య చర్యలు తీసుకోవడం ఆలస్యం అవుతుంది. దీనివల్ల స్థానికులు తమ హక్కుల కోసం ఆందోళన వ్యక్తం చేస్తూ, మాఫియాకు ఎదురుగా నిలవాలనే నిర్ణయం తీసుకుంటున్నారు. ఇసుక మాఫియా దందా ఆపకపోవడం, స్థానిక ప్రజల జీవితాలను, భవిష్యత్తు నిర్మాణాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని చర్చ జరుగుతోంది.

# సాంప్రదాయపద్ధంగా దేవర ఎద్దుకు అంత్యక్రియలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండలంలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల పండుగకు చెందిన దేవర ఎద్దుకు సాంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు, దేవర ఎద్దు శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది మర్రిమాకులపల్లి కాగతి పంచాయతీలకు చెందిన రైతులు చుట్టుపక్కల ప్రాంతాల వారు మర్రిమాకులపల్లికి చేరుకొని దేవల ఎద్దుకు అంత్యక్రియలు నిర్వహించారు రాజనాల బండ అర్చకులు సాంప్రదాయపద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల వారందరూ, చేరుకోవడంతో ఆ ప్రాంతం దేవర ఎద్దు నామస్మరణతో మార్మోగింది 14 సంవత్సరాల క్రితం గాజులవారి పలికి చెందిన రైతు కుటుంబం నుంచి దేవరయద్దును రాజనాల పండుగకు సమర్పించారు, నివాళులర్పించిన రమేష్ రెడ్డి : రాజనాల బండ దేవర ఎద్దు మరణించింది అన్న వార్త వినగానే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి. మర్రిమాకులపల్లి కి చేరుకున్నారు దశాబ్దాల తరబడి స్వామివారికి సేవలందించిన దేవరెద్దుకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రాయికల్ రేంజ్‌లో జంతు గణన సర్వే,

**నేటి సాక్షి - రాయికల్ ( ఇమ్మడి విజయ్ కుమార్ ):** జగిత్యాల జిల్లా రాయికల్ అటవీ రేంజ్ పరిధిలో వన్యప్రాణుల గణన ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగుతోంది. గడిచిన కొద్దిరోజులుగా జరుగుతున్న ఈ సర్వే, మరో మూడు రోజుల పాటు నిరంతరాయంగా సాగనుంది. చివరి దశకు చేరుకున్న కసరత్తు రాయికల్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతాన్ని వివిధ విభాగాలుగా విభజించి, ప్రతి బీటులోనూ అటవీ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన ప్రాంతాల్లో గణన పూర్తి కాగా, మిగిలిన దట్టమైన అటవీ ప్రాంతాల్లో మరో మూడు రోజుల పాటు ఈ లెక్కింపు కొనసాగనుంది. ముఖ్యమైన అంశాలలో పాదముద్రల సేకరణ అడవిలోని వాగులు, వంకలు మరియు నీటి కుంటల సమీపంలో జంతువుల పాదముద్రలను సేకరిస్తున్నారు. టెక్నాలజీ వినియోగం ప్రతి అడుగును మొబైల్ యాప్ ద్వారా రికార్డ్ చేస్తూ, డేటాను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తున్నారు. వన్యప్రాణుల రక్షణ జంతువుల సంతతి ఎంతవరకు పెరిగింది? వాటి ఆవాసాలకు ఏవైనా ఆటంకాలు ఉన్నాయా? అనే కోణంలో కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.

### రేంజ్ అధికారుల పర్యవేక్షణ:

రాయికల్ అటవీ అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ గణనను పర్యవేక్షిస్తున్నారు. మరో మూడు రోజుల్లో గణన మొత్తం పూర్తవుతుందని, అన్నారు అధికారులు, సెక్షన్ ఆఫీసర్ నరేష్, విజయ్ కుమార్, బీట్ ఆఫీసర్, రత్నాకర్, ఎండి షేక్ పాషా, సంధ్యారాణి, బేస్ క్యాంప్, సుంగు, భూక్య తిరుపతి, మోతిలాల్, తెలిపారు. అడవిలోకి ఎవరూ అక్రమంగా ప్రవేశించకుండా, వన్యప్రాణులకు హాని తలపెట్టకుండా



కఠిన చర్యలు తీసుకుంటున్నామని వారు అన్నారు.

# ప్రజల మనుసు గెలుచుకున్న ఎస్ఐ

**మంచిర్యాల జిల్లా, నేటి సాక్షి:** కోటపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన పని తీరుతో ప్రజల ప్రశంసలు అందుకున్న ఎస్ఎచ్ కోటపల్లి మండల చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించారు. విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజలతో స్నేహపూర్వక వైఖరి, న్యాయపరమైన చర్యలతో కోటపల్లి మండలంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొంటూ, పోలీస్ ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంచిన అధికారిగా గుర్తింపు పొందారు. భీమారం ఎస్ఎచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన రాజేందర్ మీ సేవలు కోటపల్లి మండల ప్రజలకు చిరస్మరణీయం. అనేక మంది పోలీస్ అధికారులకు స్ఫూర్తిగా, యువతకు ఆదర్శంగా నిలిచారు. నిజాయితీ గల, సిన్సియర్ పోలీస్ అధికారిగా ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. పదవిరీత్యా భీమారంకు బదిలీ కావడం సహజమైనప్పటికీ, మీలాంటి అధికారి కోటపల్లి మండలాన్ని విడిచి వెళ్లడం ప్రజలకు ఎంతో బాధ కలిగిస్తోంది. మీరు ఇక మా మధ్య లేకపోవడాన్ని మండల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నతపదవులు చేపట్టి, త్వరలో పదోన్నతి పొంది ఇంకా గొప్ప పేరు ప్రఖ్యాతలు గడించాలని కోటపల్లి మండల ప్రజలు కోరుకుంటున్నారు




# రక్తదానం చేసిన ఆటో డ్రైవర్

### ఆదర్శంగా నిలిచిన ఆటో డ్రైవర్ ముద్రకోల నరేష్



**నేటి సాక్షి-మేడిపల్లి:** కథలాపూర్ మండలం తక్కలపెల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు అత్యవసర సమయంలో రక్తం అవసరమని వైద్యులు సూచించగా, కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సంప్రదించారు. భీమారం మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ ముద్రకోల నరేష్,బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, సూచన మేరకు ముందుకొచ్చి రక్తదానం చేసి మానవతాసేవకు నిదర్శనంగా నిలిచాడు. సమయానికి రక్తం అందడంతో మహిళ ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఆటో డ్రైవర్ ముద్రకోల నరేష్, ను బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మారం విద్యార్థులు



**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్ కి ఎంపికయ్యారని శుక్రవారం ఈరవేణి ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం ఈ నెల 09న పెద్దపల్లిలో నిర్వహించిన జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్ (టీఈవో) ఇంగ్లీష్ వ్యాస రచనం, ఉపన్యాస పోటీలలో పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు జీ. సహస్ర, ఓ సంజన జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారని, వీరు ఈ నెల 24న అనురాగ్ యూనివర్సిటీ హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్, ఆంగ్ల ఉపాధ్యాయులు శివరంజని, రాజశేఖర్, రత్నాకర్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

# తరగతి గధులకు శంకుస్థాపన

### ఎం ఎల్ ఏ సంజయ్ కుమార్



**నేటి సాక్షి - జగిత్యాల(పూరెళ్ల బాపు):** జగిత్యాల పట్టణ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బాలికల జూనియర్ కళాశాలలో నాబార్డ్ నిధులు 80 లక్షలతో అదనపు తరగతి గదులు మరియు మౌలిక వసతుల కల్పనకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నవశీ రాము,వీజూా చంద్రకల,ప్రిన్సిపాల్ కవిత DE సత్యనారాయణ,ాావ ధనుంజయ్,అమర్నాథ్ రెడ్డి, గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్, గట్టు సతీష్, గోలి శ్రీనివాస్, చెట్పల్లి సుధాకర్, జంబర్తి రాజ్ కుమార్, క్యాదసు నాగయ్యా, వార్డు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిలో అక్షరాభ్యాసం



**నేటి సాక్షి, జగిత్యాల (గుండ ప్రశాంత్ గౌడ్):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రం1, 4లో శుక్రవారం వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆరోగ్య సూత్రాల మీద ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, వాటి ప్రాధాన్యత బలమైన ఆహార పోషకాల విలువలపై తెలుపుతూ వైద్యుల సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు .జెల, రమాదేవి వి.రమాదేవి .స్వప్న, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యురాలు కాళ్ళ జమున, తల్లులు, గ్రామ ప్రజలు, గారు పాల్గొనడం జరిగింది

# సామూహిక అక్షరాభ్యాసం



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలంలోని కొత్తపేట హనుమాన్ ఆలయంలో వసంత పంచమిని పురస్కరించుకుని సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి పిల్లలకు పలకలు, బలపాలు పంపిణీ చేసి మాట్లాడుతూ.. జ్ఞానాన్ని పెంపొందించే రోజుగా పరిగణింపబడే వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం జరపడం గొప్ప విశేషమని, ఆలయ అర్చకుడితో శాస్త్రీయంగా వేద మంత్రోత్సవాల నడుమ పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆండాలు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు రమాదేవి, స్వప్న, నవనీత, పంచాయతీ కార్యదర్శి గోమతి, ఉప సర్పంచ్ క్రాంతి, పాలకవర్గ సభ్యులు గంగారెడ్డి, రవి, సంతోష్, యాదగిరి, రాయమల్లు, శ్యామల, స్వప్న, అర్చన, గంగమ్మ, మాజీ సర్పంచ్ బొమ్మరవేణి రాజేష్, గోపాలరావు, ఆశా వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరైన మోహిత్‌రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి, తిరుపతి:** చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం తిరుపతి కోర్టుకు హాజరయ్యారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో శ్రీ పద్మావతీ మహిళా యూనివర్శిటీ వద్దనున్న కౌటింగ్ సెంటర్ వద్ద జరిగిన గొడవల్లో అక్రమంగా 36 మంది వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు హత్యాయత్నం కేసు పెట్టడం, అదే కెసులో 37వ నిందితునిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని చేర్చడం అందరికీ తెలిసిందే. అక్రమంగా పెట్టిన ఆ కేసులో జరిగే వాయిదాలకు న్యాయస్థానం ముందు హాజరు కావడం న్యాయ మూర్తి మరో సారి కేసును వాయిదా వేయడంతో అక్కడ నుంచి వెనుదిరిగారు. అనంతరం కోర్టు బయట మోహిత్ రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా పెట్టిన కేసులో తనతో పాటు 37 మంది కోర్టుకు రావాల్సి వచ్చిందని, ప్రతిపక్షంలో ఇలాంటి అక్రమ కేసులు ఎదుర్కోక తప్పదన్నారు. తనతోపాటు కోర్టుకు వచ్చిన వారందరికీ ధైర్యం చెప్పిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందరికీ అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.

# స్లేట్ హైస్కూల్లో వసంత పంచమి



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు):** వసంత పంచమిని పురస్కరించుకొని జగిత్యాలలో పలు పాఠశాలల్లో వేడుకలను యాజమాన్యాలు ఘనంగా జరిపారు.జగిత్యాల పట్టణంలోని స్లేట్ హైస్కూల్లో సరస్వతీమాత చిత్రపటాన్ని అందంగా పూలమాలలతో అలంకరించి భక్తి శ్రద్ధాలతో పాఠశాల నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతీమాత ముందు విద్యార్థుల పుస్తకాలు, పెన్నులు ఉంచిన విద్యార్థులు పూజలు చేసి చదువులో ముందుడేలా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు పాఠశాల యాజమాన్యం రాజ్యలక్ష్మి, జగన్మోహన్ రెడ్డి,తిరుపతి, స్వప్న, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనానికి శంకుస్థాపన

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**నేటి సాక్షి తొగుట.. వడ్డే నరసింహులు :** తొగుట మండలంలోని రాంపూర్ గ్రామంలో చీ=+జూ నిధులతో 12 లక్షల రూపాయలతో మంజూరైన అంగన్వాడి భవనానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్),మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరీ నర్సింలు,సర్పంచ్ లాచోళ్ళ రవీందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాములు,సత్తయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్,సీనియర్ నాయకులు, మహిపాల్ రెడ్డి, శ్రీనకర్ రెడ్డి,భూపాల్ రెడ్డి,పోచయ్య,వెంకటేశం, బాల్ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# గొడవకు కారణమయినా వ్యక్తి రిమాండ్



**నేటి సాక్షి మంచిర్యాల జిల్లా:** ఇరువర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్టులు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. భిమరం మండల లోని బురుపల్లి గ్రామానికి చెందిన భుక్య రాజ్‌కుమార్ నాయక్ గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా కొన్ని వర్గాలపై అసత్య ఆరోపణలు చేస్తూ, ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేసారని ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ఈ నేపథ్యంలో అతనిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, ఇలాంటి పోస్టులపై కఠిన చర్యలు తీసుకుంటామని బీమరం ఎస్ఐ రాజేందర్ హెచ్చరించారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండల కేంద్రమైన చౌడేపల్లిలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ నందు భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు అదే విధంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు వీటన్నిటితో పాటు విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ నారా లోకేష్ యువతకు కార్యకర్తలకు అండగా ప్రజల అభివృద్ధికి దిక్సూచి లాంటి నాయకుడు అన్నారు, పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే లక్ష్యంతో పనిచేస్తున్న ఆయన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు, కార్యకర్తలకు ధైర్యంగా అండగా నిలిచే నాయకుడిగా ప్రజల్లో విశేష గుర్తింపు సంపాదిస్తున్నారన్నారు. నారా లోకేష్ ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర ప్రజలకు మరింత సేవా చేయాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆవుల రామచంద్రయ్య .పూల చంద్రమౌళి. పవన్ కుమార్ .గిరిరాజు. జంపాల శ్రీనివాసులు .బోయకొండ సుబ్బు. సోము .చంగల్రాయప్ప. గని .ముని .వెంకటప్ప .నాగరాజు రెడ్డి. అర్జున్ రాయల్. అమిద్ ప్రజానిపల్లి బాబు నాయుడు చారాల విజయభాస్కర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భవిష్యత్తు కోసం ఆలోచించే నేత నారా లోకేష్

- వార్తాల శివా యాదవ్



**నేటి సాక్షి, తిరుపతి - తిరుపతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి రూరల్ టీడీపీ నాయకులు వార్తాల శివా యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ పరిధిలోని అక్షయ క్షేత్రంలో మానసిక వికలాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్షయ క్షేత్రానికి బియ్యం, పప్పు దినుసులు, పండ్లు తదితర నిత్యావసర వస్తువులను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వార్తాల శివా యాదవ్ మాట్లాడుతూ నారా లోకేష్ తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజాసేవనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని ఆలోచించే దూరదృష్టి గల నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, విద్యాశాఖ మంత్రిగా విద్యకు సాంకేతికతను జోడించి విద్యారంగంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో నారా లోకేష్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు కార్యదర్శి చెరుకుల పరంధామ యాదవ్, తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఊరిబిండి మౌనిక మునిశేఖర్, సీనియర్ నాయకులు కృష్ణమూర్తిరెడ్డి, వార్తాల శ్రీనివాసులు యాదవ్, వేదాంతపురం గ్రామ కమిటీ అధ్యక్షులు శ్యామ్ బాబు, చిగురువాడ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు నాగరాజు యాదవ్, నాయకులు మునస్వామి యాదవ్, చెంచురామయ్య యాదవ్, బాబు యాదవ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోపాల్, రుద్రయ్య, భాషా, ఎస్ రాజు తదితర తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశభక్తి కాదు కార్పొరేట్ భక్తి!

- బీజేపీ విధానాలపై సిపిఎం మండిపాటు
- నేతాజీ పోరాట బాటలో ప్రజలు సంఘటితమవ్వాలి



**నేటి సాక్షి తిరుపతి,తిరుపతి :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని సిపిఎం తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో నేడు గురువారం ఉదయం నేతాజీ చిత్రపటానికి సిపిఎం నేత కందారపు మురళి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాన్ని నడిపిన విప్లవ యోధుడని, అధికారంతో, సౌకర్యవాదంతో ఎప్పుడూ రాజీ పడని నాయకుడని అన్నారు. దేశ విముక్తి కోసం సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకొని అజాద్ హింద్ ఫౌజ్‌ను ఏర్పాటు చేసిన నేతాజీ జీవితం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. నేతాజీ కలలుగన్న స్వాతంత్ర్యం కేవలం రాజకీయ అధికార మార్పు కాదని, ప్రజలకు ఆర్థిక, సామాజిక న్యాయం లభించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యమని ఆయన విశ్వసించారని తెలిపారు. శ్రమజీవులు, రైతులు, యువత ఐక్యంగా సంఘటితమై దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడాలని నేతాజీ ఇచ్చిన పిలుపు నేటి భారత పరిస్థితుల్లో మరింత ప్రాసంగికమని అన్నారు. నేటి కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశభక్తి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతోందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక చట్టాల నిర్వీర్యత, రైతు వ్యతిరేక విధానాలు, నిరుద్యోగాన్ని పెంచే ఆర్థిక నిర్ణయాలు బీజేపీ ప్రభుత్వ నిజమైన ముఖాన్ని బయటపెడుతున్నాయని అన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేసే ఫాసిస్టు ధోరణులతో ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర బీజేపీ విధానాలకు లోబడి ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపు, కార్మికుల హక్కుల కాలరాయడం, ప్రజా సేవల ప్రైవేటీకరణ ద్వారా సామాన్య ప్రజల జీవితాలపై దాడి జరుగుతోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట వారసత్వాన్ని కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా, బీజేపీ కార్పొరేట్–సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి కే. వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి. సుబ్రమణ్యం, నాయకులు జీ. బాలసుబ్రమణ్యం బుజ్జి, ఎన్‌డీ. శ్రీనివాసులు, మునిరాజ, సుజాతమ్మ, శ్రీనివాసులు, వీఎస్. మన్యం, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# మల్లమ్మకి నివాళులర్పించిన నల్లమోతు సిద్ధార్థ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని బంగారుగడ్డ 31 (వార్డు) కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జర్నలిస్ట్, నల్లగంతుల నాగభూషణం, తల్లి నల్లగంతుల మల్లమ్మ గురువారం సాయంత్రం వృద్ధాప్యంలో తుది శ్వాస విడిచారు. 27వ వార్డు శాంతినగర్ కు చెందిన వాలుగొండ రాములమ్మ నిన్న సాయంత్రం వృద్ధాప్యంలో తుది శ్వాస విడిచారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ మల్లమ్మ, రాములమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. వారి వెంట సీనియర్ నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, మగ్ధూం పాషా, వింజం శ్రీధర్, మాజిద్, చాంద్ పాషా, కుర్ర చైతన్య, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి.షోయబ్, ఎర్రమళ్ళ దినేష్, రేబెల్లి లోహిత్, రేబెల్లి శ్రీజ, దోనేటి సైదులు, కోల రామస్వామి, పునాటి లక్ష్మీనారాయణ, కోల నాగరాజు, నూనె రవి, పోగుల నవీన్, నరేందర్, సతీష్, శివ, ఉపేందర్ చాంద్ పాషా, జమీర్, చోటు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# విద్యలో విప్లవాత్మక మార్పులు నాంది



- పిల్లల పట్ల తల్లి తండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి
- ఇంటర్మిడియేట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య

**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు):** రాష్ట్ర ప్రభుత్వం విద్యలో విప్లవత్మక మార్పులకు నాంది పలుకుతూందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్మిడియేట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య సూచించారు. శుక్రవారం జగిత్యాలలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "అధ్యాపకుల–తల్లిదండ్రుల" రెండవ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతితో పాటు వసంత పంచమి సందర్భంగా సరస్వతి మాత పూజ నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలో పెరుగుతున్న అడ్మిషన్స్ గురించి ఫలితాల గురించి వివరించారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యా బోర్డ్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలుకుతూ కళాశాలలో మౌలిక వసతుల కల్పన, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, ఫైర్ ఎమర్జెన్సీ గురించి విద్యార్థులకు వివరించారు. నాణ్యమైన విద్యను అందించుటకు గాను ఈపిసెట్, జే ఈఈ,మెయిన్స్, నీట్, లాసెట్, సీఏ మొదలైన కాంపిటీటివ్ ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేయుటకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమిక విద్యకు సంబంధించిన ఫిజిక్స్ వాలా, క్లాట్ మొదలైన విద్యా విధానం గురించి తల్లిదండ్రులతో వివరించారు. అలాగే తమ పిల్లలపట్ల తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ కనపరిచి పిల్లలను పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధులను చేయాలని కోరారు. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులను పిలిచివారికి సన్మానము చేసి అభినందించారు. పూర్వ విద్యార్థులు తమ యొక్క అనుభవాలను తోటివారితో పంచుకున్నారు. అలాగే విధినిర్వహణలో బిజీగా ఉండి రాలేని పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి.నాగభూషణం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సుధాకర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్

- తిలకించిన మోకిలా ఉపసర్పంచ్ మాధవి సురేందర్



**నేటి సాక్షి శంకర్పల్లి:** మండల పరిధి మోకిలా గ్రామంలో కావలి సుధాకర్ స్మారక క్రికెట్ టోర్నమెంటును మోకిలా ఉపసర్పంచ్ మాధవి సురేందర్ ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచి మాధవి సురేందర్ మాట్లాడుతూ కావలి సుధాకర్ 8 వ స్మారక క్రికెట్ టోర్నమెంటును ఘనంగా నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం 8 మ్యాచులు పాల్గొన్నాయి. అందులో ఫైనల్ లో ఆరెంజ్ టీం మరియు కేజీఎఫ్ టీం తలబడ్డాయి. ఫైనల్ లో విజేతగా ఆరెంజ్ టీం గెలుపొందింది. మోకిలా యువత చెడ వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, యువత శారీరకంగా దృఢంగా ఉండాలని, క్రీడలు ఆడాలని ఈ టోర్నమెంటు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. భవిష్యత్తులో యువతకు ఏ విషయంలోనైనా ఏ రంగమైనా సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలియజేశారు. ఈరోజు గెలిచిన టీములకు జనవరి 26న మోకిలా గ్రామపంచాయతీలో అంగరంగ వైభవంగా బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోకిలా ఉపసర్పంచ్ మాధవ సురేందర్, సంజీవ, జ్ఞానేశ్వర్, జైపాల్, మల్లేష్, లక్ష్మణ్, డానియల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తూముల శ్రీలత కు డాక్టరేట్.....

- కంప్యూటర్ సైన్స్ విభాగంలో పి.హెచ్.డి డాక్టరేట్ పట్టా అందజేసిన ఉస్మానియా యూనివర్సిటీ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని రెడ్డి కానీకి చెందిన తూముల నారాయణ, సుగుణ దంపతులు. తండ్రి విద్యుత్ శాఖ రిటైర్డ్ అకౌంట్ అధికారి. వారి ఏకైక కుమార్తె శ్రీలత కు శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ వారు కంప్యూటర్ సైన్స్ విభాగంలో పి. హెచ్.డి డాక్టరేట్ పట్టా బహుకరించారు. వీరు స్మార్ట్ సీడ్స్ సెలక్షన్ మరియు క్రాప్ ఈల్డ్ ఫ్రిడిక్షన్ అనే అంశం మీద కార్న్ షీడ్, మైజ్ షీడ్ మరియు ఇండియన్ ఇండియన్ ఈల్డ్ డేటా సెట్స్ ఆధారంగా మెషిన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ మోడల్స్ లో పరిశోధన సాగించి ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్ పివి సుధా పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పరిశోధన వల్ల మన్నికైన సీడ్స్ ని ఆటోమేటిక్ గా చేసుకొని, తద్వారా రైతులు పంట దిగుబడిని పెంచుకోవడానికి రైతులకు, వ్యవసాయ నిపుణులకు ఉపయోగకరమైనది అని తెలిపారు. తూముల శ్రీలత, పదవ తరగతి, మరియు ఇంటర్, బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్( బి.సి.ఏ) టౌన్ ఫస్ట్ ర్యాంక్ లో పూర్తి చేశారు, నారాయణగూడ రెడ్డి ఉమెన్స్ కాలేజీలో ఎం.ఎస్.ఐ. ఎస్ (పీజీ) మరియు జేఎన్టీయూ కూకట్ పల్లి నుండి ఎంటెక్ పట్టా సాధించి, రెడ్డి ఉమెన్స్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహించి, ప్రస్తుతం తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీ, షాద్ నగర్ లో అధ్యపకులుగా కొనసాగుతున్నారు. శ్రీలత కు డాక్టర్ పట్టా సాధించడంతో రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, నేతినూరి దామోదర్, 327 యూనియన్ రాష్ట్ర మాజీ నాయకులు గొడిశాల ముత్తయ్య, నేతి నూరి రిషీర, డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కోడి రెక్క రవికుమార్, సబ్ ఇంజనీర్ సీతారామారావు, రిటైర్డ్ అకౌంట్ ఆఫీసర్ నామిరెడ్డి దయాకర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, బంధువులు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బండారు రమేష్ గౌడ్



**నేటి సాక్షి, తొగుట వడ్డే నరసింహులు:** తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు బండారు రమేష్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రమేష్ గౌడ్తో పాటు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ఏరోళ్ల అర్జున్, మిద్దె స్వామి, వడ్డే నర్సింలు, సిరిసిల్ల రవీందర్, మన్నె స్వామి, వడ్డే మురళీ, ఇదుగొల్ల మల్లేశం, పుల్లనోళ్ల శ్రీకాంత్, వడ్డే నాగరాజు, ఇదుగొల్ల రాజు, బీజేపీ నుండి కలేపు భాస్కర్ తదితరులు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చెడుకు దూరంగా ఉండి మంచికి దగ్గరగా ఉంటూ ప్రజాపాలనలో అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువతను కోరారు. ముందున్న మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన బండారు రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అరాచక పరిస్థితుల్లో ప్రజలు తీవ్రంగా బాధపడ్డారని పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం తనకు జన్మనిచ్చిన అమ్మలాంటి అనుభూతిని కలిగించిందని అన్నారు. తన అభిమాన నాయకుడు స్వర్గీయ మాజీ మంత్రి ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం, ప్రజల్లో నిత్యం ఉండే చెరుకు శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బేజనమైన అనిల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరీ నర్సింలు, సర్పంచ్లు రమేష్, రవీందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సంతోష్, ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బెజనమైన రాజవ్వ రాములు, సయ్యద్ ఆన్సర్, చందా సత్తయ్య, సీనియర్ నాయకులు పంది రాజు, మహిపాల్ రెడ్డి, శ్రీనకర్ రెడ్డి, మల్లారెడ్డి, పోచయ్య, భారత్ తేజ, వెంకటేశం, ఆంజనేయులు, కృష్ణ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# జయహో బీసీని విజయవంతం చేయండి..

చంద్రగిరి నియోజకవర్గంలో బీసీలకు సముచిత స్థానం

నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి,తిరుపతి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1వ తేదీన తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే జయహో బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సంఘటితంగా పనిచేయాలని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నియోజకవర్గ స్థాయి బీసీ విభాగం నేతలతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. బీసీలు అందరూ వైఎస్ఆర్సీపీకి దగ్గరకావడానికి అన్ని విధాలుగా అందరూ సహకరించాలని, పార్టీ బలోపేతానికి బీసీలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. పంచాయతీ స్థాయిలో బీసీలను పార్టీకి దగ్గర చేయడానికి ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో బీసీలకు సముచిత స్థానం కల్పించి వారిని అన్ని విధాలుగా గౌరవించేందుకు తాము సిద్ధంగా వున్నామని, అందులో భాగంగానే చంద్రగిరి నియోజకవర్గం నుంచి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా చిన్నియాదవ్కు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలాగే చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ బీసీసెల్ అధ్యక్షులుగా చెంచుమోహన్ యాదవ్ పార్టీకి కష్టపడి పనిచేస్తున్నందున తగిన రీతిలో పార్టీలో గుర్తింపును ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే చంద్రగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు బీసీలకు అన్ని చోట్ల గౌరవం కల్పిస్తూ వారిని పార్టీలో యాక్టీవ్ చేయడానికి కషి చేయాలన్నారు. జయహో బీసీ కార్యక్రమంకు చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి బీసీ విభాగంకు చెందిన నాయకులు, కార్యకర్తలు పంచాయతీ స్థాయి నుంచి మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అనేక రకాలుగా పార్టీలో పదవులు పొందిన వారంతా తప్పక హాజరు కావాలని ఆయన సూచించారు. తిరుపతి పద్మావతీపురంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగే ఆ సభకు చంద్రగిరి నియోజకవర్గం నుంచి అత్యధిక శాతం మంది హాజరుకావాలని సూచించారు. అనంతరం జిల్లా పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు చిన్నియాదవ్, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు చెంచుమోహన్ యాదవ్లు మాట్లాడుతూ బీసీలు అందరూ తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో ఆరు మండలాలకు చెందిన పలువురు పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడా ప్రోత్సాహం అందజేత



**నేటి సాక్షి, జగిత్యాల (గుండ ప్రశాంత్ గౌడ్ ):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి శ్రీరాములపల్లె గ్రామంలోని MPPS చిన్న బడి పిల్లలకు గణతంత్ర దినోత్సవ ఉత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా ప్రోత్సాహంగా గ్రామానికి చెందిన క్రీ శే ముద్దం తిరుపతి గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు ముద్దం వినోద్ గౌడ్ నవ్య ఐదువేల రూపాయలు. అందజేసినారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సల్లూరి శోభన్ గౌడ్ ఉప సర్పంచ్ గడ్డం కవిత రాజేందర్ రెడ్డి వార్డ్ సభ్యుడు రేవెల్ల సూర్య గ్రామ సెక్రెటరీ రాజకిషన్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్






**నేటి సాక్షి తొగుట వడ్డే నరసింహులు:** తొగుట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 23.1.2026న నిర్వహించడం జరిగినది. కళాశాల ప్రిన్సిపాల్ గన్నా బాలకిషన్ అధ్యక్షతన పోషకులను విద్యార్థుల ఉద్దేశించి కళాశాలో అందిస్తున్న సౌకర్యాలు అవకాశాల గురించి పోషకులకు వివరించడం జరిగింది. పరీక్షలు సమయం సమీపిస్తున్నందున విద్యార్థులు బాగా చదువుకోవాలని వివరించారు. స్థానిక కళాకారులు వేంకరావుపేట చెందిన గణేష్ విద్యార్థులకు చదువు గురించి పాటల రూపాన మాటలతో వివరించడం జరిగింది. కళాశాల పేరంటైనా మాజీసర్పంచ్ బొడ్డు నరసింహులు చదువు విద్యార్థుల అవసరాల గురించి వివరించడం జరిగింది. ఆజాద్ డిఫెన్స్ అకాడమీ నుంచి చంద్రము మరియు షఫీ విచ్చేసి మిలిటరీలో గాని నేవీలో ఉన్న ఉద్యోగాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. స్థానిక పేరెంట్ బంటు స్వామి విద్యార్థులకు విద్యా దశల గురించి వివరించడం జరిగింది. MJ P Degree వర్గల్ కళాశాలకు చెందిన అధ్యాపకురాలు కళాశాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పోషకులు పాల్గొనడం జరిగింది.

# ఉచిత శ్రీ విద్యాకామేష్టి యాగం



**నేటి సాక్షి తిరుపతి :రామచంద్రాపురం** శ్రీశక్తి పీఠంలో శ్రీ శ్యామలాదేవి నవరాత్రులలో, శ్రీ పంచమి సందర్భముగా విద్యార్థినీ విద్యార్థులు రాబోయే పరీక్షలలో విజయం సాధించడానికి, సకల విద్యలలో ప్రావీణ్యత పొందడం కోసం మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ మహాస్వామిని వారు శ్రీ శక్తిపీఠం నందు విద్యాకామేష్టి యాగం నిర్వహింపచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఉచితంగా హోమం చేసి, హోమాగ్నిలో తయారుచేసిన సరస్వతీ లేహ్యాన్ని, శ్రీ శ్యామలా దేవి వద్ద ప్రత్యేకంగా పూజ చేసిన పెన్నులను ప్రసాదముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పట్టణం, రాయలచెరువు చుట్టుప్రక్కల పాఠశాలల నుండి సుమారు 750 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు దరఖాస్తుచేసుకోవాలి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లాలోని జగిత్యాల మున్సిపాలిటీ, రాయికల్ మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్యకు తమ దరఖాస్తు లు అందజేయాలని కోరారు. దరఖాస్తు చేసే అభ్యర్థి తమ పాస్పోర్ట్ సైజు ఫోటోను దరఖాస్తు వెంట జత చేయాలని, వివరాలకు 7780127677 ఫోన్లో సంప్రదించాలని నందయ్య కోరారు.

# చెవిరెడ్డిచికిత్సకు కోర్టు అనుమతి



**నేటి సాక్షి తిరుపతి,తిరుపతి:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో అక్రమంగా అరెస్టు చేసి విజయవాడ జిల్లా జైలులో 220 రోజులుగా నిర్బధించిన చెవిరెడ్డికి మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమంలో చికిత్స చేసుకునేందుకు ఏసీబీ కోర్టు అనుమతించింది. ఆరోగ్య పరంగా తనకు మంతెన ఆశ్రమంలో చికిత్స చేసుకునేందుకు అనుమతించాలని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కోర్టులో పిటీషన్ దాఖలు చేయగా దానిపై న్యాయాధికారి భాస్కర్ రావు విచారణ జరిపి 15 రోజుల పాటు ఆశ్రమంలో ఆయుర్వేద చికిత్స చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి 6గంటల వరకు ఆశ్రమంలో వైద్య సేవలు అందించేందుకు అనుమతించారు. గతంలో వెన్నునొప్పితో బాధపడుతున్న ఆయనకు మంతెన ఆశ్రమంలో తీసుకున్న చికిత్స వల్ల కాస్త తగ్గిందని, ఇప్పుడు కూడా అదే బాధతో ఇబ్బందులు పడుతున్నందున కోర్టుకు ఆ విషయాన్ని తెలియ పరచడంతో చికిత్సకు అనుమతించింది.

# తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నేటి సాక్షి-మేడిపల్లి:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మేడిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు మల్హార్ రావు, మాట్లాడుతూ తపస్ ఉపాధ్యాయ సంఘం విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా కృషి చేస్తుందని చెప్పడం జరిగింది, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఐదు డి ఏ ల ను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి నీ వర్తింపజేసి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు లింగారెడ్డి,రాజేందర్, అశోక్, జయశ్రీ, మండల అధ్యక్షులు కొప్పు మునీందర్, ప్రధాన కార్యదర్శి న్యాలం వెంకటేష్, బాధ్యులు సతీష్, విజయ కుమారి, రోజా రాణి, రూపవతి, సునీల్ రావు, రవీందర్ , శ్రీనివాస్, శ్రీధర్, నరేంద్రలు,పాల్గొనడం జరిగింది.అదేవిధంగా నూతనంగా ఏర్పడిన జిల్లా కార్యవర్గ మండల కార్యవర్గానికి రాష్ట్ర బాధ్యులు మల్హార్ రావు, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

అదేవిధంగా జగిత్యాల జిల్లా నుండి తపస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన వోడ్నాల రాజశేఖర్, మేడిపల్లి మండల శాఖ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# నేను మీలో ఒక్కడిని..ఆదరించండి...అభివృద్ధి చేస్తా





- కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన నాయకులు
- బీఆర్ఎస్ అభ్యర్థి రాంబాబు ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం
- మాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాస్ రావు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ ఆశీస్సులతో 'నేను మీలో ఒక్కడిగా' పట్టణంలోని 6వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా, పోటీ చేస్తున్నానని, ప్రజలు ఆదరించి గెలిపించాలని భూక్యా రాంబాబు ఓట్లర కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఇందిరమ్మ కాలనీలోనే లే అవుట్ 1లో కొలువై ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి, బంగారు మైసమ్మ తల్లి మరియు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మాజీ 6వార్డు కౌన్సిలర్ సాదినేని స్రవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూక్యా రాంబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే భాస్కర రావు, మాజీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాస్ రావు కృషితో కాలనీలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపామని, కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు. అనంతరం స్రవంతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, కుల మత భేదాలకు అతీతంగా రాంబాబు ని ప్రజలందరూ ఆశీర్వదించి, అత్యధిక మెజారిటీతో గెలిపించి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావుకు కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం




**నేటి సాక్షి - కోరుట్ల(రాధారపు నర్సయ్య):** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని కోరుట్ల అర్బన్–2 పరిధిలోని ఖాజీపుర–2 అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యారంభానికి శుభప్రదమైన ఈ రోజున పిల్లలకు అక్షర పరిచయం చేసి, వారి విద్యా ప్రయాణానికి శుభారంభం పలికారు. కార్యక్రమానికి అంగన్‌వాడి కేంద్రాన్ని ప్రత్యేకంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం చేపట్టారు.

### అతిథుల సందేశం

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనిత ముఖ్య అతిథిగా పాల్గొని..చిన్నతనంలోనే విద్య అలవాట్లు పెంపొందితే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. మహిళ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత మాట్లాడుతూ, అంగన్‌వాడి కేంద్రాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి కీలకమని తెలిపారు. మాజీ కౌన్సిలర్ సోని సోగాబీ పిల్లలను ప్రోత్సహిస్తూ, తల్లిదండ్రులు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

### స్లేట్లు-బలపాల పంపిణీ

అంగన్‌వాడి టీచర్ జి. రాజమణి, అయా గంగాభవాని ఆధ్వర్యంలో చిన్నారులకు స్లేట్లు, బలపాలు పంపిణీ చేసి అక్షరాలు రాయడం నేర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమం పిల్లల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, తల్లిదండ్రుల్లో విద్యపై చైతన్యం కలిగించినట్టు నిర్వాహకులు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు

- శిబిరాలను సందర్శించిన ఎంపిడిఓ వేద రక్షిత




**నేటిసాక్షి, నల్లగొండ :** నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో దోరేపల్లిలో, ఎన్ఎస్ఎస్ యూనిట్ సిక్స్ ఆధ్వర్యంలో దోరేపల్లి, పగిడిమర్రి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాల్లో 3వ రోజు భాగంగా 'మేరా యువ భారత్ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్' జయంతిని నిర్వహించడం తో పాటు, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పగిడిమర్రిలో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల సమావేశ శిబిరాలను ఎంపిడిఓ వేద రక్షిత మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాసులు, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మునిస్వామి, టి ఎస్ కె సి కో–ఆర్డినేటర్ డాక్టర్ అనిల్ అబ్రహం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ డా అదేమల్లేశం, డా అంకూస్, మేరా యువ భారత్, నల్లగొండ స్టాఫ్ కొండా నాయక్ మరియు కళాశాల ఉపన్యాస బృందం సందర్శించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేద రక్షిత మాట్లాడుతూ, 3రోజులుగా ప్రత్యేక శీతాకాల సమావేశ శిబిరాలలో విద్యార్థులు చదువుతోపాటు, సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారని, ఈ సేవభావం వలన సామాజిక అవగాహన పెరగటం తో పాటు, ప్రజలతో మమేకం కావడం, ప్రజల సమస్యల పట్ల స్పందించడం నేర్చుకుంటారని అన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతర్ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ శీతాకాల సమావేశం గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను తొలగించడమే కాకుండా ఆరోగ్యం, అక్షరాస్యత పెంపొందిస్తూ,సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, ఎన్ఎస్ఎస్ యూనిట్ సిక్స్ ప్రోగ్రాం ఆఫీసర్ కంబాలపల్లి శివరాణి, డాక్టర్ అంకుష్, దూరపల్లి దోరేపల్లి గ్రామ యువకుడు రాజశేఖర్, పగిడిమర్రి గ్రామ సర్పంచ్ నాగమణి సైదులు, పగిడిమర్రి స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణమ్మ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగాల్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ అంజయ్య, ఎస్ ఎంసి చైర్మన్ రేణుక, మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్, మాజీ వార్డు మెంబర్లు సత్తయ్య, వెంకట్ రెడ్డి చంద్రశేఖర్, గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడులో నారా లోకేశ్ జన్మదినం వేడుకలు



- నిర్వహించిన తెలుగు యువత నాయకుడు మధుకృష్ణ...

**నేటి సాక్షి పాములపాడు :** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలంలో లినారా లోకేశ్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ తలముడిపి మహేష్ నాయుడు నందికొట్కూరు నియోజకవర్గం తెలుగుయువత నాయకులు ఇజమల్ల మధుకృష్ణ వారి అధ్యర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి మరియు లివిద్యా శాఖ మాత్యులునారా లోకేష్ అన్న కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ తలముడిపి మహేష్ నాయుడు. మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేశ్ గారు విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. 'ముస్తాబు' కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. అలాగే రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. రాష్ట్ర విద్యా వ్యవస్థలో భావితరాల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తీసుకురావడంలో, ఉపాధ్యాయులకు, పేరెంట్స్ మధ్య సహృద్భావ వాతావరణం కల్పిస్తూ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో లోకేశ్ ముందడుగు వేస్తున్నారాని అన్నారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు కృషి చేస్తూ, యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచే దిశగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్ళేందుకు మరింత శక్తిని, సుఖసంతోషాలను అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతులపాడు పల్లె శివందరెడ్డి, హనుమంత్ రెడ్డి, మాణిక్యం రాజు పాములపాడు మధుకృష్ణ, ఎర్రగూడూరు నాగార్జున రెడ్డి,రామసుబ్బయ,రామకృష్ణ, బషీర్ ,లింగేష్ గౌడ్, శేఖర్, ఎల్ల గౌడ్, మద్దూరు గోపాల్ రెడ్డి, లింగాల జంబులయ్య, విజయభాస్కర్, ఖాసిం, మౌలాలి, ఉస్మాన్ భాష, గోపాల్, మాబాషా, శివ, మద్దిలేటి, వెంకటేశ్వర్లు,ముసలిమడుగు మల్లికార్జున మరియు తెలుగు దేశం నాయకులు యువ నాయకులకు కార్యకర్తలు,పాల్గొనారు.

# 'శ్రీ సరస్వతీ శిశు మందిర్'లో అక్షరాభ్యాసాలు





- 53 మంది చిన్నారుల చేత అక్షరాభ్యాసాలు
- బాసర సరస్వతి అమ్మవారి కుంకుమతో ప్రత్యేక పూజలు
- వేలాది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిన పాఠశాల : మురహరి, దయాకర్

**నేటి సాక్షి, మిర్యాలగూడ:** వసంత పంచమి సందర్భంగా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లిలిలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన 53 మంది చిన్నారులచే తల్లిదండ్రులు వేద పండితుల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సమితి, కమిటీ అధ్యక్షులు ఏచూరి మురహరి, గౌర్ దయాకర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వసంత పంచమి సందర్భంగా తమ పాఠశాల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదన్నారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో అమ్మవారి వద్ద పూజలు చేయించిన కుంకుమతో పాటు సరస్వతి అమ్మవారి ప్రతిమలను అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులకుఅందించడం సంప్రదాయంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. 1974లో పీఠాధిపతుల చేత స్థాపితమైన సరస్వతి అమ్మవారి సన్నిధానంలో అత్యంత సాంప్రదాయబద్ధంగా వేద పండితుల చేత ప్రతి సంవత్సరం అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా వేలాది మంది చిన్నారులు నేడు ఉన్నత విద్య, ఉద్యోగ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణమన్నారు. వచ్చే ఏడాది పాఠశాలలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక దేవాలయ నిర్మాణం చేపట్టి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు గూడూరు శ్రీనివాసరావు, నందికొండ చంద్రయ్య, రామ్ కుమార్, ఏచూరి భాగ్యలక్ష్మి, ప్రధానాచార్యులు చెన్నూరు రవికుమార్, మాతాజీలు గాదె స్వాతి, తుపాకుల నాగమణి, బేతంశెట్టి మానస, నడ్డి రేణుక, జయశ్రీ, పందిరి శ్రావణి, ఆవుల నాగలక్ష్మి, గుంజ పార్వతి, సత్యవతి తదితరులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పెండింగ్ మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని బీసీ సంఘం, మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్,మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ లు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు లక్షల కోట్ల చెల్లింపులు చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం దేశ భవిష్యత్తును తీర్చిదిద్దబోయే వసతి గృహాలలో ఉంటూ, విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు మెస్సు బిల్లులు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదు అన్నారు. వసతి గృహ సంక్షేమ అధికారులు సుమారు పది నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం మెస్ బిల్లులు విడుదల చేయకపోవడం వలన, వారి కుటుంబ సభ్యుల బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి మరి విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వము మాత్రం వారికి డైట్ బిల్లులు చెల్లించకపోవడం వలన వార్డెన్లు అప్పుల పాలయ్యి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ విధంగా మెస్ బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల కొత్తగా రిక్రూట్ అయినటువంటి వసతి గృహ అధికారులు వారి యొక్క ఉద్యోగాలకు రాజీనామా చేసి ఇతర ఉద్యోగాలకు పోయే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని, సుమారు గత 10నెలల నుండి చెల్లించాల్సిన వసతి గృహాల పెండింగ్ డైట్ బిల్లులను తక్షణమే విడుదల చేసి, పేద విద్యార్థుల ఆకలి మంటలు తీర్చాలన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు రాజేష్, శ్రీకాంత్, నాగరాజు, రామకృష్ణ, రంగా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

- గంభీర్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**నేటి సాక్షి - కథలాపూర్(రాధారపు నర్సయ్య):** కథలాపూర్ మండలం గంభీర్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బోధన విధానం, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, మౌలిక వసతుల స్థితిగతులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.





## బోధన, వసతులపై పరిశీలన

తరగతి గదుల్లోకి వెళ్లిన జిల్లా కలెక్టర్ విద్యార్థుల పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి సిలబస్ పూర్తయిన తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి, వారితో పాఠాలు చదివించి వారి అవగాహన స్థాయిని ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యతో పాటు క్రీడలు, ఇతర నైపుణ్యాల్లో కూడా రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు.

## విద్యా ప్రమాణాలపై దృష్టి

26వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి స్వయంగా పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి కె. రాము, మండల తహసిల్దార్, ఎంఈఓతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మార్చి 31 నాటికి ఇందిరమ్మ ఇండ్లను గ్రౌండింగ్ చేయాలి





**నేటి సాక్షి - జగిత్యాల(రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను మార్చి 31 నాటికి 100 శాతం గ్రౌండ్ చేసి నిర్మాణ పనులు ప్రారంభించాల్సిందేనని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కలిపి మొత్తం 11,079 ఇందిరమ్మ ఇండ్లు మార్క్ అవుట్ కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## పనులు ప్రారంభించని ఇండ్లపై చర్యలు

మార్క్ అవుట్ చేయని ఇందిరమ్మ ఇండ్లకు వెంటనే ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో వాటిని రద్దు చేయడానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించి బేస్మెంట్ దశ వరకు పనులు వేగంగా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

## ఆన్‌లైన్ నమోదు, రుణాల కల్పన

ఇందిరమ్మ ఇండ్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని, మరో విడత ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో వివిధ దశల్లో ఉన్న ఇండ్లను మార్చి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిధుల కొరత ఉన్న లబ్ధిదారులకు మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందించాలని సూచించారు. నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, హౌసింగ్ పీడీ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై దాడిని ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



**నేటి సాక్షి చేర్యాల:** జనగాం పట్టణంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమంలో పంచాయతీ రాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి సీతక్క తో పాటు మన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొనగా జనగామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరు ప్రతాపరెడ్డి మరియు ఇతని అనుచరులతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై దాడికి ప్రయత్నించడం పట్ల చేర్యాల పట్టణ దీ=ూ పార్టీ నాయకులు ప్రజా నిధులు పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు ,రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య , జిల్లా నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పూర్మ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, యూత్ ఇంచార్జి శివ గారి అంజయ్య , పట్టణ కార్యదర్శి బురగొని తిరుపతి, గౌడ్ , వార్డ్ అధ్యక్షులు రాళ్ల బండి పరిపూర్ణం, పచ్చి మడ్ల మానస గౌడు, పట్టణ యూత్ ఇంచార్జి యాట బిక్షపతి , అమర్ గౌడు తదితరులు పాల్గొని తీవ్రంగా ఖండించారు ప్రజాస్వామ్య బద్దంగా స్థానిక ఎమ్మెల్యేగా పాల్గొన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి పై దాడి చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నాం దాడిలో పాల్గొన్న కొమ్మూరు ప్రతాపరెడ్డి పై మరియు అనుచరులపై ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని అన్నారు

# మైనర్ బాలుడు మృతి



**నేటి సాక్షి, ఎండపల్లి:** క్రిమిసంహారక మందు సేవించిన ఓ మైనర్ బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుల్లకోట గ్రామానికి చెందిన పొన్నం చందు (16) గత సోమవారం క్రిమిసంహారక మందు సేవించడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మూడు రోజులపాటు చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై పి. ఉదయ్ కుమార్ తెలిపారు. తీవ్ర కడుపునొప్పి కారణంగా మానసికంగా కుంగిపోయి ఈ చర్యకు పాల్పడినట్లు తల్లి పొన్నం లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. చిన్న వయసులో తీసుకున్న తప్పుడు నిర్ణయం కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ, అవగాహనా

**ముఖ్య అతిథిగా చేర్యాల సీఐ రమేష్ నాయక్**

**పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. సిస్టర్ జ్యోతి**



**నేటి సాక్షి చేర్యాల:** చేర్యాల పట్టణంలోని ప్రజెంటేషన్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ, హెల్మెట్ ధరించడం, అలాగే బాలికల ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయకూడదనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సీఐ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సైబర్ నేరాల వల్ల కలిగే ప్రమాదాలు, సోషల్ మీడియాను బాధ్యతతో ఉపయోగించాల్సిన అవసరం, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం, ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా బాలికల ఫోటోలను అనుమతి లేకుండా షేర్ చేయడం నేరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. సిస్టర్ జ్యోతి, ఎస్సై ప్రవీణ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఇలాంటి అవగాహనా సదస్సులు విద్యార్థుల్లో మంచి మార్పు తీసుకువస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# నూతన కమిషనర్ సంపత్ కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ :(కోక్కుల వంశీ ):** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్‌గా కె.సంపత్ కుమార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించి, మునిసిపల్ పరిపాలనపై సమీక్ష నిర్వహించారు. పట్టణాభివృద్ధి, పారిశుద్ధ్య, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కమిషనర్ తెలిపారు. ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం అందించేందుకు పారదర్శక పరిపాలన అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. మునిసిపల్ అధికారులు, సిబ్బంది నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ కృష్ణవేణిలో వసంత పంచమి



**నేటి సాక్షి - జగిత్యాల (పూరెళ్ల బాపు):** జగిత్యాల పట్టణం లోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో వసంత పంచమి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. జ్ఞానదేవత అయిన సరస్వతి దేవిని పూజిస్తూ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పసుపు రంగు వస్త్రాలు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులతో పూల అలంకరణలు చేయించారు. చిన్నారులు శ్లోకాలు, భజనలు పాడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. అక్షర అభ్యాసం చేయడానికి చిన్నారులు,వారితల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ జ్యోతి మేడం మాట్లాడుతూ.. వసంత పంచమి విద్యార్థుల్లో జ్ఞానం, సృజనాత్మకత, క్రమశిక్షణ పెంపొందించే పర్వదినమని తెలిపారు. విద్యార్థులు చదువులో ముందుకు సాగాలని, సరస్వతి దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,రాము, ఫిరోజు, దివ్య, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## వసంత పంచమి అక్షరాభ్యాసం



**నేటి సాక్షి- మేడిపల్లి:** వసంత పంచమి సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జగిత్యాలలోని భీమారం సెక్టార్‌లోని అంగన్వాడీ కేంద్రాలు ఓడ్డాడు, రాగొజీపేట, వెంకట్రావుపేట్, కాచారం, కమ్మరిపేట్,పసునూర్, కల్వకోట, వల్లంపల్లి, దమ్మన్నపేట్, మాచాపూర్, విలయతాబాద్, కట్లకుంట, తొంబర్రావుపేట్, అంగన్వాడీ కేంద్రాలలో ప్రి స్కూల్ పిల్లలకు అక్షరాబ్యాసం చేయించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యదర్శిగా భాను కుమార్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి, తిరుపతి :** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శిగా వి.భానుకుమార్ రెడ్డిని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. చంద్రగిరి నియోజక వర్గం రామచంద్రాపురం మండలం సి.రామాపురంకు చెందిన వల్లేటి భాను కుమార్ రెడ్డికి రాష్ట్ర పార్టీ కార్యవర్గంలో అవకాశం కల్పించాలని చంద్రగిరి నియోజక వర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సిఫార్సు చేశారు. ఆ మేరకు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శిగా అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర పార్టీలో అవకాశం కల్పించిన అధినేత వైఎస్ జగన్ కు సిఫార్సు చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలకు భాను కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు..



- సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- దివ్యాంగులకు ఉపకరణాలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..
- రైతులు, దివ్యాంగులకు పరికరాల పంపిణీ

**నేటి సాక్షి వేములవాడ: ( కోక్కుల వంశీ)** రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వ్యవసాయ శాఖస్త్రీ,శిశుది వ్యాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ మార్కెట్ యార్డ్‌లో శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# ఓటు బాల్య వివాహాలు పై ప్రతిజ్ఞ




- బాల్య వివాహాలు నిర్మూలిద్దాం...
- సమాజాన్ని కాపాడుకుందాం : సావిత్రి

**నేటిసాక్షి, నల్లగొండ :** కాంచనపల్లి గ్రామంలో ఎన్జీ ప్రభుత్వ కళాశాల (స్వయం) ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యములో ప్రారంభమైన శీతాకాల ప్రత్యేక శిబిరంలో బాగంగా శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు కంచనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో 16వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలలో బాగాంగా, ఓటర్లచే ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం ప్రోగ్రాం అధికారి మంద. సావిత్ర మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదనంతరం మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో (బాల్య వివాహ నిషేధ చట్టం-2006) బాల్య వివాహాలను నిర్మూలించాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. బాల్య వివాహ విముక్త రథం ప్రచారంలో బాగాంగా బాల్య వివాహాలకి వ్యతిరేకంగా స్లొగన్స్ (స్టాప్ స్టాప్- చైల్డ్ చైల్డ్ మ్యారేజెస్, బాల్యం పిల్లల హక్కు) చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పిడి మహేశ్వరీ, పంచాయతీ కార్యదర్శి స్వరూప, శోభారాణి, రేవతి, ధనమ్మ, వార్డు మెంబెర్స్, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, వాలంటీర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భూభారతి సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో(రాధారపు నర్సయ్య ):** భూభారతి ద్వారా భూ రికార్డుల సక్రమ నిర్వహణతో ప్రజలకు గరిష్ట ప్రయోజనం చేకూర్చాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా భూభారతి ఆపరేటర్లతో సమావేశం నిర్వహించి భూ భారతి అమలు పరిస్థితులు, పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష చేశారు. భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత, వేగం అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ల్యాండ్ యూజ్ అప్‌డేట్స్, భూ మార్పిడి, భూస్వామ్యం సంబంధిత వివరాల ఎంట్రీలను వేగవంతం చేయాలని సూచించారు. స్లాట్ బుకింగ్ వ్యవస్థ ద్వారా సేవలు పూర్తిగా పారదర్శకంగా అందించాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, సిస్టమ్ లోపాలు లేదా సాంకేతిక సమస్యలు ఉంటే తక్షణమే సంబంధిత విభాగాలకు తెలియజేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన భూ వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలని తెలిపారు.

### పజలకు అవగాహన అవసరం

స్లాట్ బుకింగ్ విధానంపై ప్రజలకు అవగాహన పెంచేందుకు విస్తృతంగా సమాచార ప్రచారం చేయాలని సూచించారు. భూభారతి అమలులో సిబ్బందికి శిక్షణ, టెక్నికల్ సపోర్ట్, మానిటరింగ్‌ను బలోపేతం చేయాలని చెప్పారు. పాలనా వ్యవస్థలో పారదర్శకత పెంపు ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు ప్రజాభ్యర్థనలను ఆలస్యం చేయకుండా సమయానికి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత స్పష్టం చేశారు.

# సెలెస్టియల్ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు



**నేటి సాక్షి రాజన్న సిరిసిల్ల : ( కోక్కుల వంశీ )** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్థానిక అశోక్ నగర్ లోని సెలెస్టియల్ హై స్కూల్లో కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. ముందుగా వేదిక పైన సరస్వతి దేవి చిత్రపటాన్ని అలంకరణ చేసి, సరస్వతీ విగ్రహానికి అభిషేకాలు చేసి, హోమగుండం ఏర్పాటు చేసి హోమాన్ని చేశారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సుమారు 12 మంది విద్యార్థులను అక్షరాభ్యాసం చేయించి అడ్మిషన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరాస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... వసంత పంచమి విశిష్టత ఏమనగా సరస్వతీదేవిని మాఘపంచమినాడు శ్రీపంచమి పేరిట ఆరాధిస్తారన్నారు. సర్వవిద్యలకూ ఆధారం వాగ్దేవే కనుక చిన్నపెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఈ రోజున ఆరాధిస్తారన్నారు. సంగీత నృత్యసాహిత్యాలకు కూడా ఈ దేవీ యే మూలం కనుక ఈ తల్లిని నృత్యకేళీవిలాసాలతో స్తుతిస్తారన్నారు. అక్షరాభ్యాసం లేదా విద్యారంభం లేదా అక్షరారంభం అనేది ఒక సాంప్రదాయమైన కార్యక్రమం, ఆచారం. ఈ కార్యక్రమం జరిపిన నాటి నుండి పిల్లలు అక్షరాలు దిద్దడం ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని సాధారణంగా ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ పంచమి నాడువచ్చే వసంతపంచమి నాడు జరుపుకుంటారు. ఈ పూజా కార్యక్రమంలో పిల్లలకు విద్యాదీక్ష ఇవ్వబడుతుంది, తద్వారా పిల్లవాడు అధికారిక విద్యను పొందేందుకు సిద్ధంగా తయారవుతాడన్నారు. ఈ ఆచారంతో సరస్వతీ దేవి పూజ చేస్తారన్నారు. కావున విద్యార్థులు అందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో ఉన్నత విద్యలు చదువు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. భవిష్యత్తులో భావి భారత పౌరులై దేశానికి సమాజానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**నేటి సాక్షి - జగిత్యాల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 20 పాఠశాలలకు మంజూరైన నిధులను ఆయా పనులకు వినియోగించి, పనులను సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత హెచ్‌ఎంలను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పీఎం శ్రీ కింద ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి పనుల్లో ఆలస్యం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

## నాణ్యతతో పనులు పూర్తి చేయాలి

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పీఎం శ్రీ కింద తొలివిడతగా మంజూరైన నిధులను సకాలంలో ఖర్చు చేసి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అన్నారు. మంజూరైన పనులు పూర్తయితే వెంటనే మరో విడత నిధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హెచ్‌ఎంలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రాము, డీటీఓ సోఫియా, పీఎం శ్రీ కింద ఎంపికైన పాఠశాలల హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలల అభివృద్ధి ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యావాతావరణం కల్పించడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.




# బాళేశ్వర స్వామి జాతరలకు బందోబస్తు ఏర్పాటు చేయాలి

- నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ ఆదేశాలు

**నేటి సాక్షి, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్:** జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ శ్రీమతి నితిక పంత్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరిపి నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు. కేసుల దర్యాప్తులో ఎలాంటి జాప్యం లేకుండా బాధ్యతతో పనిచేయాలని సూచించారు. రాబోయే గంగాపూర్ జాతర, బాళేశ్వర స్వామి జాతరల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటి ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నివాస ప్రాంతాలు, వ్యాపార సముదాయాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు.

## బెట్టింగ్, జూదం, గంజాయిపై ఉక్కుపాదం

గంజాయి, మట్కా, జూదం, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పెట్రోలింగ్, సైబర్ నేరాలపై చర్యలు

బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి బాధితులకు అండగా ఉండాలని ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు

జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారు, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై నిరంతర వాహన తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ఇతర సూచనలు

నాకాబందీ కార్యక్రమాలు, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని, రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. ప్రాపర్టీ కేసుల్లో ఆధునిక సాంకేతికత వినియోగించి నేరస్తులను గుర్తించి సొత్తు రికవరీ చేసి బాధితులకు త్వరితగతిన అందేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల బీజేపీలోకి 150 మందికి పైగా చేరిక





**నేటి సాక్షి - కోరుట్ల (రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. పట్టణంలోని డాక్టర్ అనూప్ రావు స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ పలువురు పట్టణ ప్రముఖులకు పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అల్లాడి ప్రవీణ్, మచ్చ శేఖర్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, రేగుంట మహేంద్రా తదితరులు బీజేపీలో చేరారు. మొత్తం దాదాపు 150 మంది నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రజల మనసు గెలుచుకున్నారని అన్నారు. అదే విధంగా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. అందుకే బీజేపీ వైపు ప్రజలు, ఓటర్లు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. ఈ చేరికల కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఇంచార్జ్ శ్రీనివాస్, జిల్లా మాజీ అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, ఏలేటి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగా శ్రావణి, డాక్టర్ అనూప్ రావు, మాజీ కౌన్సిలర్లు పెండం గణేష్, కస్తూరి లక్ష్మీనారాయణ, గిన్నెల శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్‌తో పాటు సుదవేణి మహేష్, ఇందూరి సత్యం, జక్కుల జగదీశ్వర్, ఉరుమాండ్ల చరణ్, బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.